ప్రభాత సూర్య
www.suryaa.news
ఎడిటర్ : నల్లవెల్లి కార్తీక్ కుమార్
తెలుగు జాతీయ దిన పత్రిక
వెల రూ.5/ - పేజీలు : 10 సోమవారం 5 మే 2025 సంపుటి: 01, సంచిక : 03
PUBLISHED FROM HYDERABAD CIRCULATED BY RANGAREDDY, NALGONDA, KHAMMAM, KARIMNAGAR, WARANGAL, MAHABOOBNAGAR, MEDAK, NIZAMABAD, ADILABAD

## కేబినెట్ రేసులో విజయశాంతి

**హైదరాబాద్ :** తెలంగాణ క్యాబినేట్ విస్తరణ అంశాన్ని కాంగ్రెస్ పార్టీ హైకమాండ్ కోల్డ్ స్టోరేజీలో పెట్టినా..నేతల ప్రయత్నాలు మాత్రం ఆగడం లేదు. ఎవరికి వారు ఆ అమాత్య పదవి కోసం రకరకాల ప్రయత్నాలు చేస్తున్నారు. తాజాగా చట్టసభల్లో అడుగు పెట్టిన నేతలు సైతం మంత్రి పదవి కోసం తెగ ప్రయత్నాలు చేస్తున్నారు. ఇప్పుడు తెంగాణ కాంగ్రెస్ లో చర్చంతా తాజా ఎమ్మెల్సీ విజయశాంతి గురించే జరుగుతోంది. నెల రోజుల క్రితం పెద్దల సభ శాసనమండలిలో అడుగు పెట్టిన ఆమె..మంత్రి పదవిపై కన్నేశారన్న టాక్ విన్పిస్తోంది. ఎలాగైనా క్యాబినేట్లో స్థానం దక్కించుకోవాలని గట్టి పట్టుదలతో ఉన్నారట.తెలంగాణ కేబినెట్ లో ప్రస్తుతం సామాజిక సమీకరణాలు కొలిక్కి రాకపోవడంతో విస్తరణ అంశం వాయిదా పడింది.

## హామీలు సరే.. ఆచరణ ఎప్పుడు

**హైదరాబాద్ :** తెలంగాణలో ఎన్నికల సమయంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు ఉచితాల మీద ఉచితాలు ప్రకటించారు. ఏకంగా రాహుల్ గాంధీ, ప్రియాంక గాంధీ, సోనియాగాంధీ లాంటి వారిని పిలిపించి డిక్లరేషన్లు ప్రకటించారు. కానీ వాటి అమలులో మాత్రం మీన మేషాలు లెక్కిస్తున్నారు. వాస్తవానికి ప్రతిపక్షంలో ఉన్నప్పుడు తెలంగాణ ఆర్థిక పరిస్థితి ఎలా ఉందో రేవంత్ రెడ్డికి తెలుసు. ఆర్థిక పరిస్థితి బాగా లేకపోవడం వల్లే నాటి కెసిఆర్ ప్రభుత్వం విచ్చలవిడిగా మద్యం షాపులు ఏర్పాటు చేసింది. గడువు ముగియకముందే ముందుగానే వైన్ షాపుల ఏర్పాటుకు దరఖాస్తులు ఆహ్వానించింది. తద్వారా అప్పటి ఎన్నికల్లో నెగ్గడానికి ప్రణాళికలు రూపొందించింది.




## కేవలం 4 రోజుల్లో చేతులెత్తేయడమే!

- అత్యంత దుస్థితిలో పాక్
- ముందుగుండుకూ దిక్కు లేదు
- పైకి మేకపోతు గాంభీర్యం ప్రదర్శిస్తున్నా లోలోపల మాత్రం వణుకు
- భారత్‌తో యుద్ధానికి తలపడాల్సి వస్తే పాక్ కేవలం నాలుగు రోజులు మాత్రమే ఎంతో కొంత పోరాడగలదు

# అవే ఉద్రిక్తతలు

### పదో రోజూ కొనసాగిన పాక్ కాల్పులు

- మోదీతో ఎయిర్‌ఫోర్స్ చీఫ్ కీలక భేటీ
- త్వరలో తగిన సమాధానం: రాజ్‌నాథ్
- ప్రజలు కోరేదే జరుగుతుందన్న మంత్రి
- 'ఆర్డినెన్స్' సిబ్బంది సెలవులు రద్దు
- కరాచీ తీరానికి తుర్కియే యుద్ధనౌక
- త్వరలో వైమానిక ఘర్షణ: పాక్ మంత్రి
- అవసరమైతే భారత్‌పైకి అణుబాంబు
- రష్యాలో పాక్ దౌత్యవేత్త ప్రేలాపనలు



**సూర్య న్యూఢిల్లీ/ఇస్లామాబాద్**

అవే ఉద్రిక్తతలు. అదే ఉత్కంఠ. పహల్గాం ఉగ్ర దాడి నేపథ్యంలో భారత్, పాక్ మధ్య తలెత్తిన ఉద్రిక్తతలు ఏమాత్రం చల్లారడం లేదు. దాయాది కవ్వింపు చర్యలు ఆగడం లేదు. నియంత్రణ రేఖ వెంబడి పాక్ సైన్యం వరుసగా పదో రోజూ కాల్పులకు తెగబడింది. శనివారం రాత్రి నుంచి ఆదివారం దాకా - మిగతా3లో



## మూడింట ఒక వంతు

# రుణమే

- డిజిటల్ చెల్లింపుల్లో సరికొత్త ట్రెండ్
- ఖర్చుల కోసం స్వల్పకాలిక రుణం
- సులభ వాయిదాల్లో చెల్లింపులు
- 'ఫి'కామర్స్ తాజా నివేదికలో వెల్లడి

**సూర్య హైదరాబాద్**

ఫిన్‌టెక్ రంగంలో ఆవిష్కరణలు, అభివృద్ధి చెందుతున్న వినియోగదారుల ప్రాధాన్యతలు, ప్రభుత్వ చొరవ.. వెరసి భారత్‌లో డిజిటల్ చెల్లింపుల వ్యవస్థ వేగంగా మారుతోంది. డిజిటల్ పేమెంట్స్‌లో క్రెడిట్ (రుణ) ఆధారిత చెల్లింపుల వాటా దాదాపు మూడింట ఒకవంతుకు చేరడం విశేషం. ఒకేసారి చెల్లింపులు చేయడం కంటే రుణాలను సులభ వాయిదాల్లో చెల్లించడానికే కస్టమర్లు ఎక్కువగా మొగ్గుచూపుతున్నారు. క్రెడిట్ కార్డులు లేదా వడ్డీతో కూడిన ఈఎంఐల ద్వారా పేమెంట్స్ కానిచ్చేస్తున్నారని ఫిన్‌టెక్ కంపెనీ 'ఫి'కామర్స్ నివేదిక వెల్లడించింది. దేశవ్యాప్తంగా 20,000 మందికిపైగా వ్యాపారుల నుంచి విశ్లేషించిన లావాదేవీల సమాచారం ఆధారంగా భారత్‌లో 2024లో జరిగిన చెల్లింపుల తీరుతెన్నులపై ఈ నివేదిక రూపొందించినట్టు కంపెనీ తెలిపింది. చిన్న, మధ్యస్థ విలువ కలిగిన లావాదేవీలలో యూనిఫైడ్ పేమెంట్స్ ఇంటర్‌ఫేస్ (యూపీఐ) ఆధిపత్యం చెలాయిస్తుండగా.. అధిక విలువ కలిగిన కొనుగోళ్లు ఎక్కువగా క్రెడిట్ కార్డులు, ఈఎంఐల (నెలవారీ సులభ వాయిదాలు) ద్వారా జరుగుతున్నాయి.అంటే అధికంగా ఖర్చు చేయాల్సిన సందర్భాల్లో వినియోగదారులు స్వల్పకాలిక రుణాలపై ఆధారపడుతున్నారు. విద్య, ఆరోగ్య సంరక్షణ, వాహనాలు, వాహన అనుబంధ రంగాలు డిజిటల్ క్రెడిట్ స్వీకరణలో బలమైన వృద్ధిని నమోదు చేస్తున్నాయి. పండుగ షాపింగ్, పాఠశాల అడ్మిషన్లు, కాలానుగుణ పోకడలు క్రెడిట్ వినియోగంలో పెరుగుదలకు కారణమవుతున్నాయి. ఇక దేశవ్యాప్తంగా 2024లో జరిగిన రోజువారీ - మిగతా2లో




## ఎంత ఆడితే అంత షైన్ అవుతారు

- భారతదేశం క్రమంగా పటిష్ట క్రీడా సంస్కృతి దిశగా పురోగమిస్తోంది
- ఎంతగా క్రీడా సంస్కృతి విస్తరిస్తుందో, అంతగా ఇండియా సాఫ్ట్ పవర్ పెరుగుతుంది
- జాతీయ ఐక్యత, సాంస్కృతిక మార్పిడికి క్రీడలు దోహదం చేస్తాయి
- ప్రధానమంత్రి నరేంద్ర మోదీ

3

## వదిలిపెట్టం.. ప్రజాభీష్టమే నెరవేరుతుంది



- కేంద్ర రక్షణ శాఖ మంత్రి రాజ్‌నాథ్ సింగ్ కీలక వ్యాఖ్యలు
- భారత్‌పై దాడులకు ప్రయత్నించేవారికి తగిన రీతిలో సమాధానం చెబుతాం
- దేశ సరిహద్దుల భద్రతతో పాటు సైనికులను కాపాడటం నా బాధ్యత

## కృష్ణా జలాలపై పునఃసమీక్ష రాష్ట్ర ప్రభుత్వ విజయమే

- "గత భారాస ప్రభుత్వ హయాంలో రాష్ట్రానికి తీవ్ర అన్యాయం జరిగింది.
- నల్గొండ జిల్లాలో రూ.1500 కోట్లతో రోడ్ల నిర్మాణం: కోమటిరెడ్డి
- ఉమ్మడి నల్గొండ జిల్లా నీటి పారుదల, పౌరసరఫరాల శాఖలపై సమీక్ష



**సూర్య హైదరాబాద్**

కృష్ణా జలాల పంపిణీపై ట్రైబ్యునల్ పునఃసమీక్ష చేయడం కాంగ్రెస్ ప్రభుత్వ విజయమని రాష్ట్ర నీటిపారుదల, పౌరసరఫరాల శాఖల మంత్రి ఉత్తమ్‌కుమార్‌రెడ్డి అన్నారు. ఆదివారం మిర్యాలగూడలో ఉమ్మడి నల్గొండ జిల్లాలోని నియోజకవర్గాల వారీగా సాగు నీటి, పౌరసరఫరాల శాఖ పనులపై మంత్రి కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డితో కలిసి ఆయన సమీక్షించారు. ఈ సందర్భంగా ఉత్తమ్ మాట్లాడుతూ.. "గత భారాస ప్రభుత్వ హయాంలో రాష్ట్రానికి తీవ్ర - మిగతా2లో



## ఆర్టీసీ కార్మికులతో చర్చలకు సిద్ధం

### నేడు, రేపు.. ఎప్పుడొచ్చినా చర్చిస్తాం: పొన్నం

**సూర్య హైదరాబాద్**

టీజీఎస్ఆర్టీసీ కార్మికులతో చర్చలకు ప్రభుత్వం సిద్ధంగా ఉందని రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ తెలిపారు. ఆదివారం సిద్దిపేట జిల్లా హుస్నాబాద్ బస్టాండ్‌ను ఆయన ఆకస్మికంగా తనిఖీ చేసి ప్రయాణికులు, డ్రైవర్లు, కండక్టర్లతో మాట్లాడారు. ప్రయాణానికి సంబంధించిన అంశాలపై మంత్రి - మిగతా2లో

# నిప్పుకు తెలుసు.. నీళ్లు రావని..

హైదరాబాద్

హైదరాబాద్ విశ్వనగరంలా మారుతోంది. సిటీ నలువైపులా శరవేగంగా విస్తరిస్తోంది. ఆకాశాన్నంటుతున్నాయా..అన్నట్టుగా బహుళ అంతస్తుల భవనాలు పెరిగిపోతున్నాయి. 50 అంతస్తులకు మించి కూడా భవన నిర్మాణాలు జరుగుతున్నాయి. నగర అభివృద్ధికి చిహ్నాలుగా నిలుస్తున్న ఈ ఆకాశ హర్మ్యాలు.. అంతర్జాతీయంగా హైదరాబాద్ ఖ్యాతిని మరింత పెంచుతున్నాయి. ఇదంతా బాగానే ఉంది. మరి ఈ బహుళ అంతస్తుల భవనాలు ఎంతవరకు భద్రం? ముఖ్యంగా ఏ కారణంతోనైనా, ఊహించని విధంగా ఏదైనా అగ్నిప్రమాదం జరిగితే పరిస్థితి ఏమిటి? ప్రమాదాన్ని సమర్థంగా ఎదుర్కొనేందుకు తగిన వ్యవస్థ వాటిల్లో ఉంటోందా? మన అగ్నిమాపక శాఖ సామర్థ్యం ఎంతవరకు ఉంది? 40%–%50 అంతస్తుల వరకు కూడా మంటలను ఆర్పగలిగే, వాటిల్లో ఉండే వారిని రక్షించగలిగే అధునాతన అగ్నిమాపక పరికరాలు ఉన్నాయా? అనే ప్రశ్నలకు సమాధానాలు కొంత ఆందోళన కలిగించే విధంగానే ఉన్నాయి.

ఇప్పుడున్న అరకొర రక్షణ వ్యవస్థలు, ఆయా భవనాల్లోని సొంత భద్రతా ఏర్పాట్లు, వాటి పర్యవేక్షణ పరిగణనలోకి తీసుకుంటే హైరైజ్ నివాస, వాణిజ్య సముదాయాలన్నీ ఒకింత డేంజర్‌లో ఉన్నట్టుగానే చెప్పాల్సి ఉంటుందని నిపుణులు చెబుతున్నారు.

హైదరాబాద్ విశ్వనగరంలా మారుతున్నా.. రాష్ట్ర అగ్నిమాపక శాఖ వద్ద కేవలం 18 అంతస్తుల వరకు మాత్రమే ఫైర్ ఫైటింగ్ వ్యవస్థ ఉన్న నేపథ్యంలో ఆపై అంతస్తుల్లో ప్రమాదం జరిగితే కష్టమేనని, ఆయా భవనాల్లో ఉన్న సొంత రక్షణ వ్యవస్థపైనే అంతా ఆధారపడి ఉంటుందని అంటున్నారు. బహుళ అంతస్తుల భవనాల్లో ప్రమాదాలను ఎదుర్కోవడానికి అగ్నిమాపక శాఖ సన్నద్ధత ఎంత?, భవనాల్లో ఎలాంటి రక్షణ వ్యవస్థ ఉండాలి? పర్యవేక్షణ మాటేమిటి? యాజమానుల బాధ్యతలేమిటి? తదితర అంశాలపై ‘సాక్షి’ప్రత్యేక కథనం.



**జీ ప్లస్ 5 దాటితే అనుమతి తప్పనిసరి**

హైదరాబాద్‌లో జీ ప్లస్ 5 అంతస్తులకు (నివాస సముదాయాలు) పైబడిన భవనాలన్నిటికీ అగ్నిమాపక శాఖ అనుమతి తప్పనిసరి. అదే వాణిజ్య, ఇతర భవనాలు జీ ప్లస్ 4 మించితే అగ్నిమాపక శాఖ అనుమతి తీసుకోవాల్సి ఉంటుంది. ఈ క్రమంలో నగరంలోని అన్ని హైరైజ్ భవనాలకూ అగ్నిమాపక శాఖే అనుమతులు ఇస్తోంది. భవనం డిజైన్, నిర్మాణం, తర్వాత ఆక్యుపెన్సీ తదితర అన్ని సందర్భాల్లో అన్నీ పరిశీలించాకే ఎన్‌ఓసీ (నో అబ్జెక్షన్ సర్టిఫికెట్) మంజూరు చేస్తున్నారు. ఒకసారి ఎన్‌ఓసీ వచ్చిన తర్వాత యజమానులు ఐదేళ్లకు ఒకసారి దాన్ని రెన్యువల్ చేసుకోవాల్సి ఉంటుంది.

ఆయా భవనాల్లో ఫైర్ సేఫ్టీ ప్రమాణాలు సరిగ్గా ఉన్నాయో లేదో పరిశీలించిన తర్వాతే అధికారులు రెన్యువల్ చేయాల్సి ఉంటుంది. అయితే అనుమతులు మంజూరు చేస్తున్న అధికారులు, ఆ తర్వాత పూర్తిస్థాయిలో పర్యవేక్షించడం లేదనే విమర్శలున్నాయి. అగ్నిమాపక శాఖలో దాదాపు 40 శాతం ఉద్యోగాలు ఖాళీగా ఉండడం ఈ పరిస్థితికి కారణమనే వాదన ఉంది. ప్రతి నెలా 11వ తేదీన జిల్లా సహాయ అగ్నిమాపక అధికారి (ఏడీఎఫ్‌ఓ), 23న డీఎఫ్‌ఓలు భవనాలు ఆకస్మిక తనిఖీలు చేస్తుంటారు. సిబ్బంది కొరత నేపథ్యంలో భవనాల సంఖ్య మేరకు తనిఖీలు ఉండటం లేదనే విమర్శలు ఉన్నాయి.

**మన అగ్నిమాపక శాఖ సన్నద్ధత ఎలా ఉంది?**

తెలంగాణ మొత్తం కలిపి 147 ఫైర్ స్టేషన్లు ఉన్నాయి..జీహెచ్‌ఎంసీ పరిధిలో 34 ఫైర్ స్టేషన్లు, 3 అవుట్ పోస్టులు ఉన్నాయి. అగ్నిప్రమాదాల సమయంలో వెంటనే రంగంలోకి దిగేలా సుశిక్షితులైన అధికారులు, సిబ్బంది అందుబాటులో ఉన్నారు. హైదరాబాద్‌లో 55 మీటర్ల ఎత్తు వరకు అంటే 18 అంతస్తుల వరకు వెళ్లగలిగే బ్రాంటో స్కై లిఫ్టులు రెండు ఉన్నాయి. వీటికి అదనంగా 133 వాటర్ టెండర్లు (ఫైర్ ఇంజిన్లు), 5 నీటి సరఫరా లారీలు, 56 మల్టీపర్పస్ టెండర్లు, 10 అడ్వాన్స్‌డ్ వాటర్ టెండర్లు, 17 వాటర్ బౌజర్లు సహా కీలక పరికరాలు ఉన్నాయి. ఇక 18 అంతస్తులకు మించిన భవనాల్లో అంతర్గతంగా ఉండే ఫైర్ పంపులు, నీళ్ల ట్యాంకులు, ఇతర వ్యవస్థలను ఉపయోగించుకుని అగ్నిమాపక సిబ్బంది ఫైర్ ఫైటింగ్ చేయాల్సి ఉంటుంది.

**బిల్డర్లు, నిర్వాహకుల బాధ్యతలేమిటి?**

భవనం భద్రతను బిల్డింగ్ నిర్వాహకులు, యజమానులు విధిగా పర్యవేక్షించాలి.

సాధారణ సెక్యూరిటీ మాదిరిగా ప్రైవేటు ఫైర్ ఆఫీసర్లు, ఫైర్ గార్డులను నియమించుకోవాలి.

బిల్డర్లు ప్రతి ఆకాశ హర్మ్యంలో విధిగా ఓ రెస్క్యూ ప్లేస్ పెట్టాలి. ఆ భవనంలో అంతస్తులను బట్టి నాలుగు ఫ్లోర్లకు ఒక రెస్క్యూ ప్రాంతాన్ని ఏర్పాటు చేసుకోవాలి.

ప్రత్యేకంగా ఫైర్ లిఫ్ట్ ఉండాలి. అగ్నిప్రమాదాల సమయంలో ఫైర్ సిబ్బంది మాత్రమే దీన్ని వాడతారు. దీనికి పవర్ సప్లై ప్రత్యేకంగా ఉండాలి.

నిర్వాహకులకు ఎమర్జెన్సీ ప్లాన్ తప్పనిసరిగా ఉండాలి. అగ్నిప్రమాదం జరిగితే ఎవరు ఎలా స్పందించాలనే ప్రణాళిక ఉండాలి.

భవనాల్లో నివాసం ఉండేవారికి, పనిచేసే సిబ్బందికి అగ్నిప్రమాదాల సమయంలో ఎలా స్పందించాలనే దానిపై తరచూ శిక్షణ ఇవ్వాలి.

ఫైర్ అలారమ్‌లు, స్మోక్ డిటెక్టర్లు, వాటర్ స్ప్రింక్లర్లు సరిగా పనిచేస్తున్నాయా..లేదా చూసుకోవాలి.

అయితే చాలా భవనాల్లో.. నిర్మాణం, ఆక్యుపెన్సీ సమయంలో ఉండే ఫైర్ ఫైటింగ్ పరికరాలు...కొన్నాళ్ల తర్వాత పనిచేసే స్థితిలో ఉండడం లేదన్న విమర్శలు ఉండటం గమనార్హం.

**ఢిల్లీ, మహారాష్ట్రల్లో మెరుగ్గా..**

ఫైర్ సేఫ్టీ అంశంలో మన దేశంలో ఢిల్లీ, మహారాష్ట్ర, కర్ణాటక రాష్ట్రాలు ముందంజలో ఉన్నాయి. అక్కడ ఫైర్ సేఫ్టీకి సంబంధించిన చట్టాల అమలు పక్కాగా ఉండడంతో పాటు అగ్ని ప్రమాదాల నియంత్రణ మెరుగ్గా ఉంది. ఢిల్లీలో 110 మీటర్ల స్కైలిఫ్టులు నాలుగు అందుబాటులో ఉన్నాయి. ఫైర్ ఫైటింగ్ పరికరాలతో పాటు పట్టణ ప్రాంతాల్లో నిబంధనల అమలులో మహారాష్ట్ర ముందంజలో ఉంది. ఢిల్లీ, ముంబై నగరాల్లో 50 అంతస్తుల వరకు చేరుకునే ఫైర్ ఫైటింగ్ వ్యవస్థ ఉన్నట్లు సమాచారం.

**విదేశాల్లో పటిష్ట వ్యవస్థలు**

సింగపూర్, దుబాయ్, అమెరికా, ఆస్ట్రేలియా, జర్మనీ, జపాన్, కెనడా, లండన్ దేశాల్లో ప్రపంచంలోనే అత్యంత పక్కాగా అగ్నిమాపక వ్యవస్థ ఉంది. ఈ దేశాల్లో ఫైర్ స్టేషన్లు అన్ని ప్రాంతాలకు సమీపంలో అందుబాటులో ఉంటాయి. ఫైర్ ఫైటింగ్‌లోనూ ఆయా దేశాల సిబ్బంది ముందుంటున్నారు. పౌరులందరికీ అగ్ని ప్రమాదాల సమయంలో ఎలా వ్యవహరించాలో పూర్తి అవగాహన కల్పిస్తారు. ఏదైనా భవనం వినియోగంలోకి వచ్చిన తర్వాత కూడా అగ్నిమాపక శాఖ కీలక పాత్ర పోషిస్తుంటుంది. తరచూ తనిఖీలు, ఫైర్ మాక్ డ్రిల్స్ పక్కాగా కొనసాగుతుంటాయి.

## మూసీని మూసేస్తుంటే..

# కళ్లు మూసుకున్నారు

హైదరాబాద్: రాష్ట్ర ప్రభుత్వం మూసీ నది ప్రక్షాళనకు ప్రత్యేకంగా మూసీ రివర్ ఫ్రంట్ డెవలప్‌మెంట్ కార్పొరేషన్‌ను 2017లో ఏర్పాటు చేసింది. నది బఫర్ జోన్ పరిధిలో 50 మీటర్ల వరకు, ఆ తర్వాత 100 మీటర్ల వరకు ఎలాంటి నిర్మాణాలకు అనుమతించకూడదని ఆదేశాలు జారీ చేసింది. ఇప్పటికే నిర్మించిన దాదాపు 15వేల కట్టడాలను తొలగించాలనే ప్రతిపాదన ఉంది. కొత్తగా అనుమతులు ఇవ్వకూడదు. కానీ ఈ భవంతి నిర్మిస్తున్న పరిస్థితుల్లో మూసీ ప్రక్షాళన సాధ్యమవుతుందా అనే ప్రశ్న వ్యక్తమవుతోంది. అనుమతుల జారీలో హెచ్‌ఎండీఏలో భారీగా సొమ్ములు చేతులు మారి ఉంటాయన్న ప్రచారం జరుగుతోంది. దీనిపై రెవెన్యూ అధికారులను వివరణ అడిగితే న్యాయస్థానం ఆదేశాల ప్రకారం నిర్మాణం కొనసాగిస్తున్నారని చెబుతున్నారే తప్ప.. షరతులు పాటించని విషయంపై మాట్లాడడం లేదు.



వివాదాల మధ్య..

ఈ భవంతిని 9.19 ఎకరాల విస్తీర్ణంలోని పట్టాభూమిలో రెండు సెల్లార్లు, నాలుగు బ్లాక్‌లు, ఒక గ్రౌండ్ ఫ్లోర్, 38 అంతస్తులతో నిర్మిస్తున్నారు. నిబంధనల ప్రకారం బఫర్ జోన్ వదులుతున్నట్లు, అన్ని రకాల నిబంధనలు పాటిస్తున్నట్లు దరఖాస్తు చేయడంతో క్షేత్రస్థాయి పరిశీలన లేకుండానే అన్ని స్థాయిల అధికారులు అనుమతులు ఇచ్చేశారు. మూసీ నది ఆక్రమణపై ఫిర్యాదులు రావడంతో భవన నిర్మాణ అనుమతులు రద్దు చేస్తామంటూ 2023 ఆగస్టులో హెచ్‌ఎండీఏ షోకాజ్ నోటీసులు జారీ చేసింది. ఈ నోటీసులకు సంస్థ ఇచ్చిన వివరణపై హెచ్‌ఎండీఏ సంతృప్తి చెందలేదు. సంస్థ న్యాయస్థానాన్ని ఆశ్రయించింది. తర్వాత అధికారుల నుంచి నివేదికను, సంస్థ నుంచి ఓ ప్రమాణ పత్రం తీసుకున్న న్యాయస్థానం ఆ మేరకు పిటిషన్‌ను మూసివేసింది. సంస్థ మళ్లీ నిర్మాణం ప్రారంభించింది.

సంయుక్త కమిటీ ముఖ్య పరిశీలనాంశాలు ఇవీ...

రెవెన్యూ, హెచ్‌ఎండీఏ, జలవనరుల శాఖ అధికారులు 29.5.24న క్షేత్రస్థాయిలో ఈ భవంతికి సంబంధించి సంయుక్త విచారణ నిర్వహించి నివేదిక ఇచ్చారు. పట్టాభూమి 9ఎకరాల 19 గుంటల్లో నది వైపు 50 మీటర్ల వరకు బఫర్ జోన్ వదలాల్సి ఉంది. అంటే దాదాపు 3ఎకరాల 9గుంటల స్థలం బఫర్ జోన్ కింద ప్రభావానికి గురవుతుందని నివేదించారు.

నదిని ఆక్రమించి నింపిన వ్యర్థాలను, నది మధ్యలో వేసిన భవన నిర్మాణ వ్యర్థాలను తొలగించాలని, ఒక కాంటా, మిక్సింగ్ ప్లాంటు(బాచింగ్) బఫర్ జోన్‌లో ఉన్నాయని తెలిపారు. లోలెవల్ కాజ్‌వే కూడా మట్టితో పూడిపోయినట్లు గుర్తించారు. బఫర్ జోన్ పరిధిలో కాంక్రీట్ నిర్మాణాలు చేయకూడదని పేర్కొన్నారు.

అధికారులు బఫర్ జోన్ హద్దు గుర్తించాలి... అక్కడ బోర్డులు ఏర్పాటు చేయాలి... నది ప్రవాహ మట్టం గుర్తించి బోర్డు ఏర్పాటు చేయాలి అని స్పష్టం చేశారు. కానీ ఏం జరుగుతోంది...

## మూడింట ఒక వంతు రుణమే

-మొదటిపేజీ తరువాయి

మొత్తం చెల్లింపులలో లావాదేవీల సంఖ్య పరంగా యూపీఐ 65 శాతం వాటాతో తన హవాను ప్రదర్శిస్తోంది. ఈఎంఐలు 20%, క్రెడిట్ కార్డ్స్10%, నెట్ బ్యాంకింగ్ 3%, నేరుగా బదిలీ 2% నమోదయ్యాయి.

## ఆర్టీసీ కార్మికులతో చర్చలకు సిద్ధం

-మొదటిపేజీ తరువాయి

కాసేపు ముచ్చటించారు. అనంతరం మంత్రి విలేకరులతో మాట్లాడుతూ ప్రజాపాలనలో కార్మికుల సంక్షేమం కోసం అనేక చర్యలు తీసుకుంటున్నట్లు చెప్పారు. ఆర్టీసీ కార్మికుల సమస్యలపై చర్చించడానికి ఈ నెల 5, 6 తేదీల్లో తాను హైదరాబాద్‌లో అందుబాటులో ఉంటానని చెప్పారు. గత పదేళ్లలో కార్మికుల సమ్మెతో అనేక మంది చనిపోయినా పట్టించుకోలేదన్నారు. ఒక్క ఆర్టీసీ బస్సు కొనుగోలు చేయకుండా, ఒక్క నియామకం చేపట్టకుండా గత ప్రభుత్వం ఆర్టీసీని పూర్తిగా నిర్వీర్యం చేసిందని మండిపడ్డారు. ప్రజాపాలన వచ్చాక సీఎం రేవంత్‌రెడ్డి ఆధ్వర్యంలో రవాణా వ్యవస్థ బాగుండాలని కొత్తబస్సులు కొనుగోలు చేపట్టినట్లు తెలిపారు. ఆర్టీసీలో నియామకాలు చేపట్టామని ఆయన చెప్పారు.

## కృష్ణా జలాలపై పునఃసమీక్ష రాష్ట్ర ప్రభుత్వ విజయమే

-మొదటిపేజీ తరువాయి

అన్యాయం జరిగింది. గత పదేళ్లలో 811 టీఎంసీల కృష్ణాజలాల్లో ఏపీకి 512 టీఎంసీలు, రాష్ట్రానికి 299 టీఎంసీల పంపిణీకి గత భారాస ప్రభుత్వం లిఖితపూర్వకంగా ఒప్పుకొంది. ఇన్నాళ్లూ నిర్లక్ష్యానికి గురైన నీటిపారుదల శాఖను బలోపేతం చేసేందుకు మా ప్రభుత్వం 1,100 మంది ఇంజినీర్లు, 1,800 మంది లస్కర్లను నియమించింది. కాళేశ్వరం ప్రాజెక్టుపై దృష్టి సారించిన భారాస దక్షిణ తెలంగాణకు అన్యాయం చేసింది. ఆ ప్రాజెక్టుకు ఖర్చు చేసిన రూ.94 వేల కోట్లతో ప్రాణహిత చేవెళ్ల, ఎస్ఎల్‌బీసీ వంటి ప్రాజెక్టులు పూర్తయ్యేవి. బడ్జెట్‌లో రూ.23 వేల కోట్లు కేటాయించి ఎస్ఎల్‌బీసీ సొరంగం పనులు పూర్తి చేయనున్నాం. ఎన్నో ఏళ్లుగా పెండింగ్‌లో ఉన్న డిండి ఎత్తిపోతల పథకానికి రూ.1,800 కోట్లు కేటాయించాం. ఉదయ సముద్రం ప్రాజెక్టు పూర్తికి చర్యలు చేపట్టాం. గత వానాకాలం సీజన్‌లో రాష్ట్రంలో 66.7 లక్షల ఎకరాల్లో 153.5 లక్షల టన్నుల ధాన్యం దిగుబడి రాగా.. ఈ యాసంగిలో 55 లక్షల ఎకరాల్లో 127 లక్షల టన్నుల ధాన్యం ఉత్పత్తి జరిగింది. ఇది దేశంలోనే అత్యధికం. గతంలో రేషన్ దుకాణాల ద్వారా దొడ్డు బియ్యం పంపిణీ చేస్తే 80శాతానికి పైగా పక్కదారి పట్టేవి. ప్రస్తుతం 3.10 కోట్ల మందికి రూ.13 వేల కోట్లతో సన్నబియ్యం అందిస్తుండటంతో పేదలు సద్వినియోగం చేసుకుంటున్నారు. రాష్ట్రంలో ఖాళీగా ఉన్న రేషన్ డీలర్ల భర్తీని తక్షణమే చేపడతాం” అని ఉత్తమ్ తెలిపారు. రోడ్లు, భవనాల శాఖ మంత్రి కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి మాట్లాడుతూ.. నల్గొండ జిల్లాలో రూ.1,500 కోట్లతో రోడ్ల నిర్మాణాలు చేపడుతున్నాం. ప్రతి మండల కేంద్రం నుంచి జిల్లా కేంద్రానికి డబుల్ రోడ్ల నిర్మాణం జరుగుతోంది. బ్రాహ్మణ వెల్లంల ప్రాజెక్టు గత ప్రభుత్వ హయాంలో నిర్లక్ష్యానికి గురి కాగా మా ప్రభుత్వం పూర్తి చేసింది” అని కోమటిరెడ్డి పేర్కొన్నారు. సమావేశంలో మండలి ఛైర్మన్ గుత్తా సుఖేందర్‌రెడ్డి, పౌరసరఫరాల శాఖ, నీటిపారుదల శాఖ ముఖ్య కార్యదర్శులు డీఎస్ చౌహాన్, రాహుల్‌బొజ్జా, ఆయా నియోజకవర్గాల ఎమ్మెల్యేలు, ఎంపీలు పాల్గొన్నారు. అంతకు ముందు సూర్యాపేట జిల్లా కోదాడ పట్టణంలో స్వాతంత్ర్య సమరయోధుడు వడ్డెర ఓబన్న విగ్రహాన్ని మంత్రి ఉత్తమ్ ఆవిష్కరించారు.

## కేబినెట్ రేసులో విజయశాంతి

హైదరాబాద్

తెలంగాణ క్యాబినెట్ విస్తరణ అంశాన్ని కాంగ్రెస్ పార్టీ హైకమాండ్ కోల్డ్ స్టోరేజీలో పెట్టినా..నేతల ప్రయత్నాలు మాత్రం ఆగడం లేదు. ఎవరికి వారు ఆ అమాత్య పదవి కోసం రకరకాల ప్రయత్నాలు చేస్తున్నారు. తాజాగా చట్టసభల్లో అడుగు పెట్టిన నేతలు సైతం మంత్రి పదవి కోసం తెగ ప్రయత్నాలు చేస్తున్నారు. ఇప్పుడు తెంగాణ కాంగ్రెస్ లో చర్చంతా తాజా ఎమ్మెల్సీ విజయశాంతి గురించే జరుగుతోంది. నెల రోజుల క్రితం పెద్దల సభ శాసనమండలిలో అడుగు పెట్టిన ఆమె..మంత్రి పదవిపై కన్నేశారన్న టాక్ విన్పిస్తోంది. ఎలాగైనా క్యాబినేట్లో స్థానం దక్కించుకోవాలని గట్టి పట్టుదలతో ఉన్నారట.తెలంగాణ కేబినెట్ లో ప్రస్తుతం సామాజిక సమీకరణాలు కొలిక్కి రాకపోవడంతో విస్తరణ అంశం వాయిదా పడింది. క్యాబినేట్ కూర్పులో ఖచ్చితంగా సామాజిక సమతుల్యం పాటించాలని పార్టీ హైకమాండ్ భావిస్తోంది. ఇదే అవకాశాన్ని అదునుగా భావిస్తున్న విజయశాంతి..అదే అస్త్రాన్ని సంధిస్తున్నారు. తెలంగాణలో బీసీలలో బలమైన సామాజికవర్గమైన ముదిరాజ్ వర్గానికి క్యాబినేట్ ఛాన్స్ ఇవ్వాలని గట్టి పట్టుదలతో ఉన్నారు.భాగంగా అసెంబ్లీ ఎన్నికల్లో గెలిచిన మక్తల్ ఎమ్మెల్యే శ్రీహరి ముదిరాజ్ ఒక్కరు మాత్రమే ఆ సామాజికవర్గానికి చెందిన వారు ఉన్నారు. క్యాబినేట్ విస్తరణ జరిగితే ఆయనకే పక్కా ఛాన్స్ అని అంతా భావించారు. కానీ ఇప్పుడు ఆల్ ఆఫ్ సడెన్గా రేసులోకి విజయశాంతి వచ్చారు. ఎమ్మెల్యే కోటా ఎమ్మెల్సీ ఎన్నికల్లో బీసీ ఈక్వేషన్స్ తో పెద్దల సభలోకి విజయశాంతి అడుగు పెట్టారు. ఎమ్మెల్సీ అయినప్పటి నుంచి ఆమె క్యాబినేట్ లో చోటు కోసం కసరత్తు చేస్తున్నారు. అయితే అందుకోసం సామాజిక సమీకరణాల్లో భాగంగా విజయశాంతి కూడా ఇప్పుడు ముదిరాజ్ కోటాను ప్రస్తావిస్తోంది.చాలా కాలంగా రాజకీయాల్లో ఉంటున్నా.. ఇప్పటి వరకు ఏనాడు కూడా కులం అంశాన్ని ప్రస్తావించ లేదు. గతంలో మెదక్ నుంచి ఎంపీగా పోటీ చేసినప్పుడు కులం కాలమ్ లో ఏ కులం పేరును ప్రస్తావించలేదు. ఆ తర్వాత ఎప్పుడూ కూడా ఆమె ఏ సామాజికవర్గం అనేది స్పష్టత ఇవ్వలేదు. కానీ ఇప్పుడు ఆల్ ఆఫ్ సడెన్గా ఎమ్మెల్యే కోటా ఎమ్మెల్సీ ఎన్నికల సందర్భంగా విజయశాంతి బీసీ వర్గంగా చెప్పుకున్నారు. ఇందులో ముదిరాజ్ సామాజికవర్గంలో అంతర్భాగంగా ఉన్న ఓ వర్గం తనదంటూ..ఆ కోటాలో తనకు మంత్రివర్గంలో అవకాశం ఇవ్వాలని ఆమె కోరుతున్నారట.మొత్తం మీద తెలంగాణ రాజకీయాల్లో చాలా కాలంగా స్తబ్దుగా ఉన్న విజయశాంతి ఒక్కసారిగా ఎమ్మెల్సీ పదవితో యాక్టివ్ పాలిటిక్స్ లోకి వచ్చారు. ఇప్పుడు ఏకంగా ముదిరాజ్ కోటాలో మంత్రిపదవి కోసం తీవ్ర ప్రయత్నాలు చేస్తున్నారు. అయితే విజయశాంతి చేస్తున్న ప్రయత్నాలు ఏమేరకు ఫలిస్తాయనేది వేచి చూడాలి. ఆమె కోరుతున్నట్లు మంత్రివర్గంలో ఛాన్స్ ఇస్తారా లేదా అన్నది రానున్న రోజుల్లో తేలిపోనుంది.

## సిటిజన్ కానిస్టేబుల్స్

హైదరాబాద్

రాంగ్‌రూట్‌లో వెళ్తే ట్రాఫిక్ పోలీస్ ఫోటో కొట్టి ఫైన్ వేయడం మనకు తెలిసిన విషయమే. అయితే ఎక్కడైనా ట్రాఫిక్ పోలీస్ లేదని తెలిస్తే మాత్రం వాహనదారులు మొత్తం ఇష్టం వచ్చినట్లు వెళ్తూ ఉంటారు. రాంగ్ రూట్‌లో వెళ్లి ప్రమాదాలకు కారణమైన వారిని మనం నిత్యం చూస్తూనే ఉంటాం. అందుకే ఇప్పుడు ట్రాఫిక్ పోలీసులు కొత్త రూల్ తీసుకువచ్చారు. రాంగ్ రూట్‌లో వెళు న్న వాహనదారులను ఎవరైనా ఫోటో తీసి పంపిస్తే.. అలాంటి వారికి జరిమానాలు వేసే నిర్ణయం తాజాగా అమల్లోకి వచ్చింది.హైదరాబాద్ నగరంలో రోజురోజుకూ వాహనాలు పెరిగిపోతూనే ఉన్నాయి. అదే సమయంలో ట్రాఫిక్ కూడా నిత్యం పెరుగుతూనే ఉంది. ఇక ట్రాఫిక్ ఉల్లంఘించి వెళ్లే వాహనదారుల సంఖ్య కూడా అదే స్థాయిలో పెరుగుతోంది. దీంతో ఎక్కడికక్కడ ప్రమాదాలు జరుగుతున్నాయి. మరోవైపు.. అందులో రాంగ్ రూట్ కారణంగా జరిగే ప్రమాదాలు, మరణాల సంఖ్య ఎక్కువగా ఉండటం తీవ్ర ఆందోళనకు గురి చేస్తోంది. ఈ నేపథ్యంలోనే సైబరాబాద్ ట్రాఫిక్ పోలీసులు.. రాంగ్ రూట్‌లో వెళ్లే వాహనదారుల భరతం పట్టేందుకు సిద్ధం అయ్యారు. ఎవరైనా రాంగ్ రూట్‌లో వెళ్తే వారికి జేబులు చిల్లులు పడేలా ఫైన్లు వేస్తున్నారు. అయితే ఇదంతా ట్రాఫిక్ పోలీసులు ఉండే జంక్షన్ల మాత్రమే ఇప్పటివరకు ఉండేది. కానీ ఇక నుంచి సైబరాబాద్ కమిషనరేట్ పరిధిలో ఇలాంటి రాంగ్ రూట్ డ్రైవింగ్ లేకుండా చేసేందుకు అధికారులు చర్యలు తీసుకున్నారు.ఇందులో భాగంగానే ట్రాఫిక్ పోలీస్ లేని ప్రాంతాల్లో రాంగ్‌రూట్‌లో వెళ్లే వాహనదారుల ఫోటోలు తీసే అధికారాన్ని సాధారణ ప్రజలకు, వాహనదారులకు కల్పించారు.

# ఇక దేశంలో మరో హరితవిప్లవం..

## కొత్తగా రెండు అద్భుత వరి విత్తనాలు, భారత వ్యవసాయానికి గేమ్-ఛేంజర్

కేంద్ర వ్యవసాయ మంత్రి శివరాజ్ సింగ్ చౌహాన్ భారతదేశంలో అభివృద్ధి చేసిన రెండు జీనోమ్-ఎడిటెడ్ వరి రకాలను ఇవాళ(మే 4వ తేదీ 2025 ఆదివారం) ప్రకటించారు. దీంతో జీనోమ్-ఎడిటెడ్ వరి రకాలను అభివృద్ధి చేసిన ప్రపంచంలోనే మొట్టమొదటి దేశంగా భారతదేశం అవతరించింది. కొత్త జీనోమ్ రకాలు అధిక ఉత్పత్తి, వాతావరణ అనుకూలత, నీటి సంరక్షణలో విప్లవాత్మక మార్పులకు అవకాశం కల్పిస్తాయి. "ప్రధానమంత్రి నరేంద్ర మోదీ నాయకత్వంలో, భారతదేశం శాస్త్రీయ పరిశోధనలో చారిత్రాత్మక మైలురాయిని సాధించింది" అని శివరాజ్ సింగ్ చౌహాన్ ఈ సందర్భంగా అన్నారు."ప్రధానమంత్రి మార్గదర్శకత్వంలో, వ్యవసాయ పరిశోధనకు కొత్త దిశానిర్దేశం చేయబడింది" అని చౌహాన్ అన్నారు. "ఇది దేశ వ్యవసాయ రంగానికి ఒక సువర్ణావకాశం" అని తెలిపారు."ఈ కొత్త రకాలు రెండవ హరిత విప్లవాన్ని ప్రకటించడంలో ప్రముఖ పాత్ర పోషిస్తాయి" అని చౌహాన్ నొక్కి చెప్పారు.

కేంద్ర వ్యవసాయం, రైతు సంక్షేమ మంత్రి కూడా అయిన శివరాజ్ సింగ్ చౌహాన్ ఈరోజు న్యూఢిల్లీలోని %చీూూజ% కాంప్లెక్స్‌లోని భారతరత్న సి. సుబ్రమణ్యం ఆడిటోరియంలో భారతదేశంలో రెండు జన్యు-సవరించిన వరి రకాలని ప్రకటించారు. ఇది శాస్త్రీయ పరిశోధన, ఆవిష్కరణ రంగంలో కొత్త ఆరంభాన్ని సూచిస్తుంది. ఈ కార్యక్రమానికి పెద్ద సంఖ్యలో శాస్త్రవేత్తలు, రైతులు హాజరయ్యారు. ఈ సందర్భంగా శివరాజ్ సింగ్ చౌహాన్ మాట్లాడుతూ, "ప్రధాని నరేంద్ర మోదీ నాయకత్వంలో, అభివృద్ధి చెందిన దేశం దిశగా భారతదేశపు దార్శనికత సాకారమౌతుంది. ఇంకా రైతులు శ్రేయస్సు వైపు దేశం పయనిస్తోంది.. నేటి విజయం సువర్ణాక్షరాలతో లిఖించబడుతుంది. ఆజాదీ కా అమృత్ మహోత్సవ్ సందర్భంగా, వ్యవసాయ సవాళ్లను అధిగమించడానికి ఆధునిక పద్ధతులను అవలంబించాలని ప్రధానమంత్రి మోదీ రైతులకు పిలుపునిచ్చారు. ఆయన మాటలతో ప్రేరణ పొందిన ఐసిఎఆర్ శాస్త్రవేత్తలు ఈ కొత్త రకాలను సృష్టించడం ద్వారా వ్యవసాయ రంగంలో అసాధారణ విజయాలు సాధించారు." అని కేంద్రమంత్రి చెప్పారు.

కొత్త పంటల అభివృద్ధి ఉత్పత్తిని పెంచడమే కాకుండా పర్యావరణ పరంగా సానుకూల ఫలితాలను ఇస్తుందని కేంద్రమంత్రి అన్నారు. ఇది నీటిపారుదల నీటిని ఆదా చేస్తుంది.. గ్రీన్ హౌస్ వాయు ఉద్గారాలను తగ్గిస్తుంది, తద్వారా పర్యావరణ ఒత్తిడిని తగ్గిస్తుంది. పెరిగిన ఉత్పత్తి, పర్యావరణ పరిరక్షణ అనే రెండు ప్రయోజనాలను పొందడానికి ఇది ఒక అద్భుతమైన ఉదాహరణ అని వ్యవసాయ శాఖ మంత్రి స్పష్టం చేశారు. రాబోయే కాలంలో, ఆహార భద్రతను నిర్ధారించడం, పోషకమైన ఉత్పత్తిని పెంచడం, ఇంకా భారతదేశం ఇంకా ప్రపంచం రెండింటికీ ఆహారాన్ని అందించడం, భారతదేశాన్ని ప్రపంచానికి ఆహార బుట్టగా మార్చడం అవసరమని చౌహాన్ నొక్కి చెప్పారు.




"మా ప్రయత్నాలు ఏటా 48,000 కోట్ల విలువైన బాస్మతి బియ్యం ఎగుమతికి దారితీశాయని మేము గర్విస్తున్నాము" అని ఆయన పేర్కొన్నారు.

సోయాబీన్, అర్హార్, కంది, కాయధాన్యాలు, ఉరద్, నూనె గింజలు ఇంకా పప్పుధాన్యాల ఉత్పత్తిని పెంచడానికి మరిన్ని చర్యలు తీసుకోవాల్సిన అవసరాన్ని కూడా మంత్రి గుర్తు చేశారు. ఈ సందర్భంగా కేంద్రమంత్రి "మైనస్ 5 అండ్ ప్లస్ 10" ఫార్ములాను కూడా ప్రవేశపెట్టారు. ఇది వరి సాగు విస్తీర్ణాన్ని 5 మిలియన్ హెక్టార్లకు తగ్గించడంతో పాటు అదే ప్రాంతంలో వరి ఉత్పత్తిని 10 మిలియన్ టన్నులకు పెంచడం అని వివరించారు. ఇది పప్పుధాన్యాలు ఇంకా నూనె గింజల సాగుకు అవసరమైన స్థలాన్ని(పొలాల్ని) ఖాళీ చేస్తుంది అని కూడా తెలిపారు. రైతులు, ముఖ్యంగా యువ రైతులు అధునాతన వ్యవసాయ పద్ధతులను అవలంబించాలని కేంద్రమంత్రి కోరారు. "వ్యవసాయ పరిశోధనను రైతుల వద్దకు తీసుకెళ్లాలి. వ్యవసాయ శాస్త్రవేత్తలు, రైతులు కలిసి వచ్చినప్పుడు, అద్భుతాలు జరుగుతాయి" అని చౌహాన్ అన్నారు. కేంద్ర వ్యవసాయం, రైతు సంక్షేమ శాఖ సహాయ మంత్రి భగీరథ్ చౌదరి శాస్త్రవేత్తలను వర్చువల్‌గా అభినందించారు. %×జూ=% ఈరోజు ప్రకటించిన కొత్త రకాలు భారత వ్యవసాయానికి గేమ్-ఛేంజర్ కాగలవని %ణూడఖీ౫, వీశీజుఖీడజజ% కార్యదర్శి దేవేష్ చతుర్వేది అన్నారు.

ఇక, కొత్తగా తయారు చేసిన ఈ రెండు వరి వంగడాల విషయానికొస్తే, %×జూ=% భారతదేశంలో మొట్టమొదటి జన్యు-సవరణ బియ్యం రకాలైన – %ణ==% రైస్ 100 (కమ్లా), పూసా %ణూ% రైస్ 1 లను అభివృద్ధి చేసింది. ఈ రకాలు అధిక ఉత్పత్తి, వాతావరణ అనుకూలత ఇంకా నీటి సంరక్షణ పరంగా విప్లవాత్మక మార్పులను తీసుకువచ్చే సామర్థ్యాన్ని కలిగి ఉన్నాయి. ఈ కొత్త రకాలను %జ=×ూా=–ఝుం% ఆధారంగా జన్యు-సవరణ సాంకేతికతను ఉపయోగించి అభివృద్ధి చేశారు. ఇది విదేశీ %ణచీూ% ని జోడించకుండా జీవి యొక్క జన్యు పదార్థంలో కచ్చితమైన మార్పులను చేస్తుంది. సాధారణ పంటలకు భారతదేశం యొక్క జీవ భద్రత నిబంధనల ప్రకారం %ూణచీ 1, ూణచీ% 2 రకాల జన్యువుల జీనోమ్ ఎడిటింగ్ ఆమోదించబడింది.

2018లో, %×జూ=% జాతీయ వ్యవసాయ శాస్త్ర నిధి కింద రెండు ప్రధాన వరి రకాలను – సాంబా మహసూరి ఇంకా %మీఖ% 1010 – మెరుగుపరచడానికి జన్యు-సవరణ పరిశోధనను ప్రారంభించింది. ఈ పరిశోధన ఫలితం ఈ క్రింది ప్రయోజనాలను అందించే రెండు అధునాతన రకాలు సృష్టికి సాధ్యమైంది: వీటిలో.. 1. దిగుబడిలో 19% పెరుగుదల. 2. గ్రీన్‌హౌస్ వాయు ఉద్గారాలలో 20% తగ్గింపు. 3. 7,500 మిలియన్ క్యూబిక్ మీటర్ల నీటిపారుదల నీటిని ఆదా చేయడం. 4. కరువు, లవణీయత ఇంకా వాతావరణ ఒత్తిళ్లకు మెరుగైన సహనం ఈ విత్తనాలు కలిగి ఉంటాయి. ఈ రెండు కొత్త విత్తనాల లక్షణాలలో ప్రధానమైనవి.

రైస్ 100 (కమల) రకాన్ని సాంబా మహసూరి ఆధారంగా హైదరాబాద్‌లోని %×జూ=–××==% అభివృద్ధి చేసింది. దీని లక్ష్యం పానికిల్‌కు ధాన్యాల సంఖ్యను పెంచడం ఇంకా ఇది 20 రోజుల ముందు (దీ130 రోజులు) పరిపక్వం చెందుతుంది. దీని తక్కువ వ్యవధి కారణంగా, ఇది నీరు, ఎరువులను ఆదా చేయడంలో సహాయపడుతుంది. అంతేకాదు, మీథేన్ వాయు ఉద్గారాలను తగ్గిస్తుంది. దీని కాండం బలంగా ఉంటుంది. గాలికి త్వరగా కింద పడిపోదు. బియ్యం నాణ్యత అసలు రకం సాంబా మహసూరిని పోలి ఉంటుంది.


# అవే ఉద్రిక్తతలు

-మొదటిపేజీ తరువాయి

జమ్మూ కశ్మీర్‌లో కుప్వారా, పూంచ్, రాజౌరీ, మేంధార్, నౌషేరా, సుందర్బనీ, అఖ్నూర్ తదితర 8 ప్రాంతాల్లో కాల్పులు చోటుచేసుకున్నాయి. వాటిని సైన్యం గట్టిగా తిప్పికొట్టింది. వైమానిక దళాధిపతి ఎయిర్ చీఫ్ మార్షల్ అమర్‌ప్రీత్ సింగ్ ఆదివారం ప్రధాని నరేంద్ర మోదీతో సమావేశమయ్యారు. పహల్గాం ఉగ్రదాడి అనంతర పరిణామాలు, భారత్%–%పాకిస్తాన్ మధ్య నెలకొన్న ఉద్రిక్తతలపై చర్చించారు.

నావికా దళాధిపతి చీఫ్ అడ్మిరల్ దినేశ్ కె.త్రిపాఠితో సమావేశమైన 24 గంటల్లోపే ఎయిర్ చీఫ్ మార్షల్‌తో మోదీ మాట్లాడడం ప్రాధాన్యత సంతరించుకుంది. ఉగ్రదాడులపై ప్రతీకారం విషయంలో సైనిక దళాలకు పూర్తి స్వేచ్ఛ ఇస్తున్నట్లు ప్రకటించడం తెలిసిందే. ఈ నేపథ్యంలో, భారత వాయుసేనతో త్వరలో ఘర్షణ జరగవచ్చంటూ పాక్ రక్షణ మంత్రి ఖవాజా ఆసిఫ్ కొత్త పల్లవి అందుకున్నారు. తమ గగనతలంలోకి చొరబడేందుకు ప్రయత్నించిన భారత రఫేల్ యుద్ధ విమానాలను అడ్డుకున్నట్టు చెప్పుకున్నారు. మరోవైపు మిత్ర దేశాల మద్దతు కూడగట్టేందుకు పాక్ ప్రయత్నిస్తోంది.

తుర్కియేకు చెందిన భారీ యుద్ధనౌక ఆదివారం కరాచీ తీరం చేరుకుంది. ఈ నేపథ్యంలో రక్షణ మంత్రి రాజ్‌నాథ్ సింగ్ ఆదివారం కీలక వ్యాఖ్యలు చేశారు. భారత్‌పై దాడికి తెగబడ్డ వారికి త్వరలో మర్చిపోలేని రీతిలో సమాధానం చెప్పి తీరతామని పునరుద్ఘాటించారు. "సైనికులను కాపాడటం నా బాధ్యత. ప్రధాని మోదీ పట్టుదల అందరికీ తెలుసు. ప్రజలు కోరుతున్నది ఆయన నాయకత్వంలో జరిగి తీరుతుంది" అని ప్రకటించారు.



### దీర్ఘకాల సెలవులు రద్దు

ఉద్రిక్తతల నేపథ్యంలో దేశవ్యాప్తంగా ఆర్డినెన్స్ ఫ్యాక్టరీల సిబ్బందికి దీర్ఘకాల సెలవులు రద్దు చేస్తూ మ్యునీయన్స్ ఇండియా లిమిటెడ్ (ఎంఐఎల్) ఆదేశాలు జారీ చేసింది. ఎంఐఎల్ పరిధిలో 12 ఆర్డినెన్స్ ఫ్యాక్టరీలున్నాయి. సైన్యానికి అవసరమైన ఆయుధాలు వాటిలో తయారవుతాయి. ఆయుధ ఉత్పత్తి లక్ష్యాన్ని చేరుకోవడానికే సెలవులు రద్దు చేసినట్లు ఎంఐఎల్ అధికారి ఒకరు చెప్పారు.

### భద్రతా మండలికి పాక్

పహల్గాం దాడిని అడ్డు పెట్టుకొని భారత్ తమను రెచ్చగొట్టేలా వ్యవహరిస్తోందని పాక్ వాపోయింది. దీనిపై ఐరాస భద్రతా మండలిని ఆశ్రయిస్తామని పాక్ ప్రకటించింది. వీలైనంత త్వరగా భద్రతామండలి భేటీ జరిగేలా చూడాలని ఐరాసలోని తమ శాశ్వత ప్రతినిధి, రాయబారి అసీం ఇఫ్తికార్‌ను పాక్ విదేశాంగ శాఖ ఆదేశించింది. "సింధూ జల ఒప్పందం నిలిపివేత ప్రాంతీయ శాంతిభద్రతలకు దెబ్బ. భారత్ వైఖరిని అంతర్జాతీయ సమాజానికి వివరిస్తాం" అని చెప్పుకొచ్చింది. భద్రతా మండలిలో పాక్ తాత్కాలిక సభ్యదేశం.

### నేడు పాక్ పార్లమెంట్ ప్రత్యేక భేటీ

భారత్‌తో ఉద్రిక్తతలపై చర్చించేందుకు పాక్ పార్లమెంట్ సోమవారం సాయంత్రం ప్రత్యేకంగా సమావేశం కానుంది. సింధూ ఒప్పందం నిలిపివేత వంటి అంశాలపైనా చర్చిస్తామని ఎంపీలు తెలిపారు.

### మళ్లీ 'అణు' ప్రేలాపనలు

పాక్ మరోసారి అణు ప్రేలాపనలకు దిగింది. పాక్‌లోని కొన్ని భూభాగాలపై భారత్ త్వరలో దాడి చేయనున్నట్లు తమకు సమాచారముందని రష్యాలో ఆ దేశ రాయబారి మొహమ్మద్ ఖలీద్ జమాలీ చెప్పుకొచ్చారు. "దాడికి దిగితే భారత్‌కు గట్టిగా బదులిస్తాం. అణ్వాయుధాలు సహా సర్వశక్తులూ ప్రయోగిస్తాం" అని హెచ్చరించారు. యుద్ధం జరిగితే పాక్ కచ్చితంగా అణ్వాయుధాలు ప్రయోగిస్తుందన్నారు. భారత్‌పై అణు బాంబులు ప్రయోగిస్తామని పాకిస్తాన్‌మంత్రి హనీఫ్ అబ్బాసీ కొన్ని రోజుల క్రితం హెచ్చరించిన సంగతి తెలిసిందే.

## కేవలం 4 రోజుల్లో చేతులెత్తేయడమే!

పహల్గాం ఉగ్రదాడిపై భారత్ ప్రతీకార చర్యలతో పాకిస్తాన్ ఉక్కిరిబిక్కిరవుతోంది. ఏ క్షణాన ఎలా విరుచుకుపడుతుందోనని బిక్కుబిక్కుమంటోంది. దీటైన ప్రతిస్పందన, అవసరమైతే అణుబాంబులు అంటూ పైకి మేకపోతు గాంభీర్యం ప్రదర్శిస్తున్నా లోలోపల మాత్రం వణికిపోతోంది. భారత్‌ను ఎలాగోలా నిలువరించండంటూ అరబ్ దేశాలను బామాలుతోంది. ఇందుకు కారణాలు లేకపోలేదు. పాక్ సాయుధ సన్నద్ధత, ఆయుధ సంపత్తి అత్యంత దారుణంగా ఉన్నట్టు అక్కడి మీడియానే చెబుతోంది. ఇప్పటికిప్పుడు భారత్‌తో యుద్ధానికి తలపడాల్సి వస్తే పాక్ కేవలం నాలుగు రోజులు మాత్రమే ఎంతో కొంత పోరాడగలదని, తర్వాత చేతులెత్తేయడం మినహా మరో మార్గం లేదని తెలుస్తోంది.

### నిండుకున్న మందుగుండు

భూతల యుద్ధంలో కీలకమైన శతఘ్నులు, మోర్టార్లు, తుపాకుల్లో వాడే అన్నిరకాల మందుగుండూ పాక్ వద్ద దాదాపు ఖాళీ అయినట్టు తెలుస్తోంది. సైన్యం వద్ద కేవలం నాలుగు రోజులకు సరిపడే నిల్వలు మాత్రమే ఉన్నాయి. పాక్‌కు ప్రధానంగా మందుగుండు సరఫరా చేసే సంస్థలు ఇప్పుడు గాజా, ఇజ్రాయెల్ యుద్ధం, ఉక్రెయిన్ యుద్ధాలకు మందుగుండు సరఫరాలో బిజీగా ఉన్నాయి. దాంతో పాక్ అవసరాలను తీర్చే నాథుడే లేకుండా పోయాడు. అంతర్జాతీయంగా మందుగుండుకు ఇప్పుడున్న డిమాండ్ నేపథ్యంలో వాటిని కొనే స్తోమత, ఆర్థిక బలం కూడా పాక్‌కు లేవు. దీనికితోడు దేశీయంగా మందుగుండు, ఆయుధాలను తయారు చేసే పాక్ ఆర్డినెన్స్ ఫ్యాక్టరీ తీవ్ర ముడిసరుకుల కొరతను ఎదుర్కొంటోంది. పైగా దాని సాంకేతికత పాత తరానిది కావడంతో పెద్దగా పనికొచ్చే పరిస్థితి కూడా లేదు. ఉక్రెయిన్‌తో గత ఒప్పందం మేరకు ఆ దేశానికి పాక్ ఇటీవలి దాకా భారీగా మందుగుండు సరఫరా చేసింది. తీరా ఇప్పుడు సొంత అవసరాలకు సరిపడా నిల్వల్లేక తెగ తిప్పలు పడుతోంది. యుద్ధమే వస్తే ప్రస్తుత మందుగుండు నిల్వలు 96 గంటల్లోపే ఖాళీ అవుతాయని పాక్‌లోని విశ్వసనీయ సైనిక వర్గాలు వెల్లడించాయి.

### హొవిట్జర్లకూ మందుగుండు కొరతే

పాక్ ఎం109 హొవిట్జర్లలో ఉపయోగించే 155 ఎంఎం షెల్స్, బీఎం%–%21 మల్టిపుల్ రాకెట్ లాంచింగ్ వాహనాల్లో వాడే 122 ఎంఎం రాకెట్లకు కూడా తీవ్ర కొరత ఏర్పడింది. ఉక్రెయిన్ యుద్ధం మొదట్లో ఆ దేశానికి పాక్ 155 ఎంఎం షెల్ మందుగుండు ఎడాపెడా ఎగుమతి చేసింది. దాంతో వాటి నిల్వలు భారీగా తగ్గిపోయాయి. మౌంటెడ్ గన్ సిస్టమ్(ఎంజీఎస్) వ్యవస్థలో వాడే మందుగుండునూ ఉక్రెయిన్‌కు భారీగా ఇచ్చేసింది. అవీ తగ్గిపోవడంతో గాబరా పడుతోంది. ఈ పరిస్థితుల్లో భారత్ గనుక అధునాతన ఆయుధాలతో సరిహద్దు దాటి వస్తే నిలువరించేందుకు శతఘ్నులు మందుగుండుతో సిద్ధంగా లేవని మే 2న జరిగిన పాక్ స్పెషల్ కోర్ కమాండర్స్ భేటీలో సైన్యాధికారులు ఆందోళన వ్యక్తం చేసినట్లు తెలుస్తోంది.

### కాలూచేయీ కూడదీసుకుంటూ...


అందుబాటులో ఉన్న కొద్దిపాటి మందుగుండును వీలైనంతగా భారత సరిహద్దులకు పాక్ తరలిస్తోంది. అక్కడ ఇప్పటికే మందుగుండు నిల్వ చేసి పెట్టుకుందని విశ్వసనీయ సమాచారం. మందుగుండు కొరతను గతంలో కూడా పాక్ ప్రభుత్వ వర్గాలే ఒప్పుకున్నాయి. యుద్ధం వస్తే ఎదుర్కోవడానికి సరిపడా ఆయుధాలు కూడా లేవని నాటి పాక్ ఆర్మీ చీఫ్ ఖమర్ జావేద్ బజ్వా వాపోయారు. దీర్ఘకాలం పాటు యుద్ధం చేయడం పాక్ దళాలకు అసాధ్యమని కుండబద్దలు కొట్టారు. గగనతలంలో యుద్ధ విమానాలు, డ్రోన్లతో ఎంతగా పోరాడినా భూభాగాన్ని కాపాడుకోవడమే యుద్ధాల్లో కీలకం. కానీ నేవీ, ఎయిర్‌ఫోర్స్‌తో పోలిస్తే పాక్ ఆర్మీ పాటవం, సన్నద్ధత అత్యంత అధ్వానమని తెలుస్తోంది.

## ఎంత ఆడితే అంత షైన్ అవుతారు

న్యూఢిల్లీ:

భారతదేశంలో క్రీడలకు పెరుగుతున్న ప్రాధాన్యతను ప్రధానమంత్రి నరేంద్ర మోదీ ప్రశంసించారు. భారతదేశం క్రమంగా పటిష్ట క్రీడా సంస్కృతి దిశగా పురోగమిస్తోందన్నారు. ఎంతగా క్రీడా సంస్కృతి విస్తరిస్తుందో, అంతగా ఇండియా సాఫ్ట్ పవర్ పెరుగుతుందని, ఎంత ఆడితే అంత షైన్ అవుతారని క్రీడాకారులకు దిశానిర్దేశం చేశారు. తొలిసారిగా జాతీయ క్రీడలకు బీహార్ ఆతిథ్యం ఇస్తున్న ఖేలో ఇండియా యూత్ గేమ్స్ 2025 సెవన్త్ ఎడిషన్‌ను ప్రధాన మంత్రి వర్చువల్ తరహాలో ఆదివారంనాడు ప్రారంభించారు. పాట్నాలో జరిగిన ఈ ప్రారంభోత్సవ వేడుకలో బీహార్ సీఎం నితీష్ కుమార్, ఇతర ప్రముఖులు పాల్గొన్నారు. బీహార్ క్రీడా ప్రతిభను ఈ సందర్భంగా ప్రధాని ప్రశంసించారు. రాష్ట్రానికి చెందిన యంగ్ క్రికెటర్ సూర్యవంశీ ఆటతీరును హైలైట్ చేస్తూ, వైభవ్ విజయం వెనుక అతని అంకితభావం ఉందని, క్రీడాకారులు వివిధ స్థాయిలో ఎంత ఎక్కువగా ఆడితే అంతగా రాణిస్తారని అన్నారు.జాతీయ ఐక్యత, సాంస్కృతిక మార్పిడికి క్రీడలు దోహదం చేస్తాయని, బీహారేతరులు కూడా ఈ క్రీడల్లో పాల్గొని బీహార్ సమున్నత సంస్కృతిని, మధురమైన వంటకాలను ఆస్వాదించాలని అన్నారు. "మీరు గ్రౌండ్‌లో క్రీడాకారులు మాత్రమే కాదు, ఏక్ భారత్, శ్రేష్ఠ భారత్ అంబాసిడర్లు కూడా " అని పేర్కొంటూ అధికారికంగా క్రీడలు ప్రారంభమైనట్టు ప్రధాని ప్రకటించారు. పాట్నా, భగలత్‌పూర్, రాజ్‌గిర్ సహా 36 రాష్ట్రాలు, కేంద్ర పాలిత ప్రాంతాలకు చెందిన 6,000కు పైగా క్రీడాకారులు మే 15వ తేదీ వరకూ జరిగే ఈ మల్టీ స్పోర్ట్స్ ఈవెంట్‌లో పాల్గొంటున్నారు.

## వదిలిపెట్టం.. ప్రజాభీష్టమే నెరవేరుతుంది




న్యూఢిల్లీ

భారత్‌పై దాడికి తెగించిన వారికి గట్టి సమాధానం ఇచ్చే బాధ్యత దేశ రక్షణ శాఖ మంత్రిగా తనకుందని రాజ్‌నాథ్ సింగ్ అన్నారు. ఈనెల 22న తేదీన జమ్మూకశ్మీర్‌లో 26 మంది టూరిస్టులను ఉగ్రవాదులు అత్యంక కిరాతకంగా మట్టుబెట్టిన నేపథ్యంలో రక్షణ శాఖ మంత్రి తాజా వ్యాఖ్యలు చేశారు. ఆదివారంనాడిక్కడ జరిగిన సంస్కృతి జాగరణ్ మహోత్సవ్‌లో ఆయన మాట్లాడుతూ, ప్రధానమంత్రి నరేంద్ర మోదీ వర్కింగ్ స్టయిల్, దృఢ సంకల్పం అందరికీ తెలిసిందనేనని, మోదీ నాయకత్వంలో ప్రజలు ఏదైతే కోరుకుంటున్నారో అది జరిగి తీరుతుందని పరోక్షంగా పహల్గాం ఉగ్రదాడికి భారత్ ప్రతిచర్యలను ప్రస్తావిస్తూ అన్నారు. "ఒక దేశంగా మన సాహస జవాన్లు ఇండియాను భౌతికంగా కాపాడుతుండే, మన రుషులు, జ్ఞానులు ఆధ్యాత్మిక రూపంలో భారత్‌ను పరిరక్షిస్తున్నాను. ఒకవైపు మన వీర సైనికులు రణభూమిలో పోరాడుతుండే, మన రుషులు జీవన్‌భూమిపై పోరు సాగిస్తున్నారు. రక్షణ శాఖ మంత్రిగా దేశ సరిహద్దులతో పాటు మన సైనికులను కాపాడుకునే బాధ్యత నామీద ఉంది. దేశంపై దాడికి తెగించిన వారికి గట్టి బదులివ్వడం నా బాధ్యత" అని రాజ్‌నాథ్ సింగ్ అన్నారు. భారతదేశం శక్తి సాయుధ బలగాలతో పాటు దేశ సంస్కృతి, ఆధ్యాత్మికతతో ముడిపడి ఉందని చెప్పారు.

# పచ్చని పల్లెల్లో రాజకీయాల చిచ్చు

పల్లెటూరు అంటేనే ప్రకృతి సోయగాలు, అందమైన జీవితం, ఆనందాయక జీవనం, పరస్పర సహకారం, స్నేహబంధాలకు నిలయం. గడిచిన తరాల పల్లె ప్రజలు భేదాభిప్రాయాల కంటే బంధాలు, బంధుత్వాలకు ఎక్కువ విలువిచ్చేవారు. కానీ, రాను రాను కొన్ని పల్లెల్లో రాజకీయ పార్టీల జోక్యం ఎక్కువైంది. కొందరు నేతలు తమ స్వార్థం కోసం పల్లె ప్రజలను కులాలుగా, వర్గాలుగా విడగొడుతున్నారు. వారిలో వారికే చిచ్చుపెట్టి పగలు, ప్రతీకారాలతో కొట్టుకుచచ్చేలా చేస్తున్నారు. తద్వారా గ్రామాల్లో అభివృద్ధి కుంటుపడేలా చేస్తున్నారు. పల్లె గడ్డపై రాజకీయ చిచ్చు నెమ్మదిగా వ్యాపించి, ఐక్యతను చీల్చే విషంలా మారి కల్మషమెరుగని మనుషుల మధ్య విద్వేషాన్ని పెంచుతున్నది. ప్రతి ఎన్నికతో పాటే పల్లెల్లో విభేదాలు, పగలు, ప్రతీకారాలు పెరుగుతున్నాయి. వర్గాలుగా విడిపోయిన ప్రజలు చిన్నచిన్న విషయాలపైనా గొడవ పడుతున్నారు. చివరికి ప్రాణాలు తీయటానికి కూడా వెనకాడని పరిస్థితికి వచ్చారు. ఒకే ఊరిలో రెండు వర్గాలు, రెండు ధ్వజాలు. ఒకే ఉత్సవానికి వేర్వేరు వేదికలు ఉండటం.. మిత్రులుగా ఉన్నవారు శత్రువులుగా, శత్రువులుగా ఉన్నవారు మిత్రులుగా మారడం చూస్తున్నాం. కొన్నిసార్లు బంధువులను కూడా బద్ధ శత్రువులుగా మారుస్తున్నాయి పల్లె రాజకీయాలు. చాలా చోట్ల గ్రామ పంచాయతీ సమావేశాలు అభివృద్ధి చర్చల కోసం కాకుండా పరస్పర ఆరోపణలకు అడ్డాగా మారుతున్నాయి. పంచాయతీ కార్యాలయం ఎదుట జరిగే సమావేశాల్లో అభివృద్ధి ప్రణాళికల గురించి కంటే పార్టీల గొడవలు, కార్యకర్తల కొట్లాటలు, ఎవరు ఏ పార్టీకి చెందినవారనే విషయాలే ప్రధానాంశాలు అవుతున్నాయి. పల్లెలో పార్టీకో పెద్ద రాజకీయ నాయకుడు, అతని కింద చిన్న నాయకులు.. వారి పంతమే నెగ్గాలనే ఆలోచనలు.. వెరసి గ్రామాభివృద్ధి కుంటుపడి రాజకీయ కక్షలు పెరుగుతున్నాయి. ఈ వర్గ విభేదాల కారణంగా గ్రామ పంచాయతీల అభివృద్ధికి ప్రభుత్వం అందించే నిధులు, సంక్షేమ పథకాలు ప్రజలందరికీ, ముఖ్యంగా అర్హులైన వారికి చేరడం లేదు. నిత్యావసర సదుపాయాలు, ఉపాధి అవకాశాలు కొందరికే పరిమితమవుతున్నాయి. పథకాలు అర్హులైన, అవసరమైన వారి దరి చేరకుండా ఈ వర్గ రాజకీయాలు అడ్డుకుంటున్నాయి. చాలామంది వృద్ధులు, మహిళలు, పేదలు సంక్షేమ పథకాలకు దూరమవుతున్నారు. ఒకప్పుడు



గ్రామాభివృద్ధి కోసం కలలు కన్న యువత రాజకీయ అసహనంతో అట్టుడుకుతున్నారు. వారి హృదయాల్లో నూతన ఆశలు మొలకెత్తాల్సిన సమయంలో నిరాశ, నిస్పృహలు అలుముకుంటున్నాయి. ఊరంతా కలిసికట్టుగా ఎదగాలనే కలలు.. 'మా వర్గమే గెలవాలనే కుటిల కాంక్షలో కనుమరుగైపోతున్నాయి. ఒక పార్టీ గెలిచి మరో పార్టీ ఓడినప్పుడు గ్రామం గెలవదు. గ్రామం గెలవడం అంటే ప్రతి ఇంట్లో వెలుగు నిండటం.. ప్రతి కుటుంబంలో సంపద పెరగడం.. గ్రామంలో పిల్లలకు మెరుగైన విద్య, వైద్య సేవలు అందడం.. వృద్ధులకు గౌరవం లభించడం.. ప్రభుత్వ పథకాలు బలహీనవర్గాలకు అందడం. ఒక్కమాటలో చెప్పాలంటే గెలుపంటే సామూహిక అభివృద్ధి. రాజకీయాలు చేయడం, పార్టీలకు మద్దతుగా నిలవడం తప్పు కాదు. ఎందుకంటే ప్రజాస్వామ్యంలో ఎన్నికల ద్వారానే తన భవిష్యత్తును నిర్ణయించే నాయకున్ని ఎన్నుకునే హక్కు ఓటరుకు ఉంది. కానీ, అది గ్రామస్థాయిలో వ్యక్తిగత పగ, ప్రతీకారాలకు సాధనంగా మారడం మాత్రం సరైనది కాదు. అందుకే పల్లె ప్రజలు విచక్షణతో మెలగాలి. పెద్ద పెద్ద నాయకులంతా బాగానే ఉంటారు. కానీ, గ్రామాల్లో సామాన్య కార్యకర్తలు మాత్రం కక్షలతో జీవిస్తుంటారు. ఇలా పగప్రతీకారాలు పెంచుకుంటూపోతే మనుషులు మాత్రమే కాదు, పల్లె కూడా నాశనమవుతుంది. వర్గ, కుల బలహీనతల్ని వదిలి, గ్రామాన్ని బతికించుకోవాలి. అభివృద్ధి పథంలో నడిపించుకోవాలి. వ్యక్తిగత ప్రయోజనాల కోసం కాక, గ్రామ సమష్టి శ్రేయస్సు కోసం రాజకీయాలు చేయాలి. తాత్కాలికమైన వాటి కోసం బంధాలను, స్నేహాలను దూరం చేసుకోవడం సరికాదు. రాజకీయం ఎప్పుడూ అభివృద్ధి కోసం ఉండాలి. అంతేతప్ప వినాశనానికి కాదు. రానున్న రోజుల్లో స్థానిక సంస్థల ఎన్నికలు జరిగే ఆస్కారం ఉంది. ఈ నేపథ్యంలో ఇప్పటికైనా ఈ రాజకీయ కక్షలను పక్కనపెట్టి.. పల్లెలో సౌభ్రాతృత్వాన్ని, సహకారాన్ని తిరిగి తీసుకురావాల్సిన అవసరం ఎంతైనా ఉంది. మన పల్లెను మళ్లీ పచ్చగా, సస్యశ్యామలంగా మార్చాలి. అభివృద్ధి మార్గంలో అందరూ కలిసికట్టుగా సాగడమే ప్రజాస్వామ్యానికి నిజమైన విజయం.

# ఐక్యత వర్తమాన అవసరం

ప్రపంచమంతా ఒక రకమైన అనిశ్చితిలో రోజులు వెళ్లదీస్తున్న వర్తమానంలో మరో మారణకాండకు పథకం పన్ని, అమలుచేసి కశ్మీర్ సమస్యను మళ్లీ తెరపైకి తేవాలనుకున్న పాకిస్తాన్‌కు మన దేశం నుంచి గట్టి హెచ్చరికే వెళ్లింది. సింధూ నదీజలాల ఒప్పందాన్ని తాత్కాలికంగా నిలిపేయటంతో సహా తీసుకున్న చర్యలు సహజంగానే పాకిస్తాన్‌ను ఇరకాటంలో పడేశాయి. అటారీ సరిహద్దు మూత, దౌత్యసంబంధాలకు పరిమితుల విధింపు, పాకిస్తాన్ పౌరులకు భారత్‌లో ప్రవేశం నిషేధం వంటి నిర్ణయాలు దీనికి అదనం. నిజానికి సింధూ నదీజలాల ఒప్పందం నిలిపివేతను పాకిస్తాన్ ఊహించలేదు. ఎందుకంటే ఇరు దేశాల మధ్యా యుద్ధం వచ్చిన సందర్భాల్లో... ముంబైపై ఉగ్రదాడి జరిగినప్పుడు లేదా పుల్వామాలో మన జవాన్లను ఉగ్రవాదులు పొట్టనబెట్టుకున్నప్పుడు కూడా మన దేశం ఆ ఒప్పందం నిలిపివేత గురించి మాట్లాడలేదు. సింధూ నదీజలాలపై పాకిస్తాన్ సాగురంగం 80 శాతం వరకూ ఆధారపడి వుంటుంది. పైగా ప్రపంచంలో తీవ్రమైన నీటికొరతను ఎదుర్కొనే దేశాల్లో పాకిస్తాన్ ఒకటి. సింధు, జీలమ్, చీనాబ్, రావి, బియాస్, సట్లెజ్ నదులకు సంబంధించిన సమస్త సమాచారమూ కూడా ఈ ఒప్పందంలో ఇమిడివున్న వేళ మన దేశ నిర్ణయం పాకిస్తాన్‌కు శరాఘాతమే అవుతుంది. భారత్ చర్యలకు ప్రతిగా పాకిస్తాన్ సైతం చర్యలు తీసుకున్నా అది పరువు కాపాడుకోవటానికి చేసే ప్రయత్నం మాత్రమే. ఎలా చూసినా పాకిస్తాన్ ఒక రకంగా ఒంటరి బతుకు బతుకుతోంది. అమెరికాకు అఫ్గాన్ పెను సమస్యగా కనబడినంత కాలమూ అది పాకిస్తాన్ సాయం తీసుకోక తప్పేది కాదు. అందుకోసం పాక్ తరఫున మాట్లాడటం, అది ఉగ్రవాదాన్ని ప్రోత్సహిస్తున్నదన్న ఆరోపణలొస్తున్నా అమాయ కత్వం నటించటం అప్పట్లో అమెరికాకు అలవాటు. ఉగ్రవాదులకు అండదండలందిస్తున్నట్టు ఆధారాలున్నా ఏనాడూ పాక్‌కు ఆర్థిక సాయం ఆగకుండా చూసిన ఘనత అమెరికాది. 2021లో అఫ్గాన్ నుంచి బతుకుజీవుడా అనుకుంటూ నిష్క్రమించాక అమెరికాకు పాకిస్తాన్‌పై మునుపటి ప్రేమ, వాత్సల్యాలు తగ్గుముఖం పట్టాయి. పర్యవసానంగా అప్పు దొరక్క పాక్ ఇబ్బంది పడుతోంది. గల్ఫ్ దేశాలు కూడా గతంలో మాదిరి కాసుల వర్షం కురిపించటం లేదు. చైనా సరేసరి. అదెంతో ఆర్భాటంగా తీసుకొచ్చిన బెల్ట్ అండ్ రోడ్ ఇనీషియేటివ్ (బీఆర్ఐ) పాకిస్తాన్‌లో నత్తనడ కన సాగటం, నిర్మాణ పనులకు ఎదురవుతున్న ఆటంకాలు చైనాకు ఆగ్రహం కలిగిస్తున్నాయి. గత కొన్నేళ్లుగా కశ్మీర్ విషయంలో పాక్‌ను సమర్థించటం మొదలెట్టిన తుర్కియే హఠాత్తుగా గత ఏడాది



స్వరం మార్చింది. గల్ఫ్ దేశాలు సైతం పాకిస్తాన్ తీరు మారనంత కాలమూ తాము మద్దతు నీయటం కష్టమేనని భావిస్తున్నాయి. ఆర్థికంగా, రాజకీయంగా ఇలా ఏకాకిగా మారుతున్న సమ యంలో పహల్గామ్‌లో బరితెగించి ఉన్మాదులను ప్రోత్సహించటం వల్ల మరింతగా నష్టపోతానని పాకిస్తాన్ గ్రహించలేకపోయింది. అంతర్జాతీయంగా ఏర్పడిన ఉద్రిక్తతలు చివరకు యుద్ధానికి దారి తీయొచ్చని చాలామంది జోస్యం చెబుతుండగా నిజంగా ఆ పరిస్థితే వస్తే భౌగోళికంగా తమ అవసరాల కోసమైనా అమెరికా, చైనాలు తన కోసం అస్త్రులు చాస్తాయన్న అభిప్రాయం పాకిస్తాన్‌కు ఏదోమూల వున్నట్టు కనబడుతోంది. అందుకే పహల్గామ్ దుస్సాహసానికి పూనుకుంది. రక్షణ మంత్రి రాజ్‌నాథ్ సింగ్ పహల్గామ్‌కు ప్రతీకారం ఉండి తీరుతుందని ప్రకటిస్తున్నారు. 2016లో ఉరిలో ఉగ్రవాదుల మారణకాండ తర్వాత, 2019లో పుల్వామాలో జవాన్లపై ఉగ్రదాడి అనంతరం మన దళాలు పాకిస్తాన్‌లోని ఉగ్రశిబిరాలపై సర్జికల్ దాడులను నిర్వహించాయి. అందు వల్ల వచ్చిన లాభనష్టాలేమిటన్న మాట అలావుంచి ఉగ్రదాడులు తగ్గివుండొచ్చుగానీ ఆగింది లేదు. పౌరుల్లో ఆత్మస్థైర్యం నింపటానికి ప్రతి చర్యలు అవసరమే. అవి కొనసాగవలసిందే. కానీ అక్కడితో అంతా అయిందనుకోవటంలోనే వుంది సమస్యంతా! ఒకప్పుడు కశ్మీర్‌లో అధికార గణాంకాల ప్రకారం 7,000 మంది ఉగ్రవాదులుండేవారు. కానీ వారి సంఖ్య ప్రస్తుతం 76 మాత్రమేనని గత నెలలో విడుదలైన గణాంకాలు చెబుతున్నాయి. అందులో 59 మంది బయటివారు కాగా, కేవలం 17 మంది మాత్రమే స్థానికులు. ఉగ్రదాడుల్లో మృతుల సంఖ్య కూడా గణనీయంగా తగ్గింది. కశ్మీర్‌ను గత 35 యేళ్లుగా ఉగ్రవాద భూతం పట్టిపీడిస్తోంది. తొలినాళ్లలో ఏడాదికి ఇంచుమించు వేయిమంది బలయ్యేవారు. 2001 సంవత్సరంలో ఉగ్రవాదులు ఏకంగా 4,011 మందిని పొట్టన బెట్టుకున్నారు. కానీ నిరుడు ఆ సంఖ్య 127. కొందరు ప్రతీకారేచ్ఛను ప్రదర్శిస్తున్నారు. కానీ ప్రభుత్వం ఒక చర్య తీసుకునే ముందు ఎన్నో బేరీజు వేసుకోవాల్సి వుంటుంది. అది యుద్ధంగా మారిన పక్షంలో... మనవైపు గట్టిగా నిలబడే వారెవరు, వ్యూహాత్మకంగా ఎదురయ్యే సమస్యలేమిటి, దళాల సంసిద్ధత, సాంకేతిక సామర్థ్యాల్లో మన స్థానం ఏమిటి అనేవి చూసుకోవాలి. ఇదే అదనుగా కొన్ని రాష్ట్రాల్లో కశ్మీరీ విద్యార్థులపై దాడులు, బెదిరింపులు మొదలయ్యాయి. మొన్నటికి మొన్న పహల్గామ్‌లో కశ్మీరీ పౌరులు ప్రాణాలకు తెగించి అనేకమందిని కాపాడిన వైనం ఇలాంటి వారికి తెలిసి వుండక పోవచ్చు. ఉగ్రవాద బెడద తగ్గటంలో స్థానికులు అందిస్తున్న సహకారమేమిటో వారికి అర్థంకాకపోయి వుండొచ్చు. మన పౌరుల్ని మనమే మతం పేరుతోనో, ప్రాంతం పేరుతోనో దూరం చేసుకుంటే ఉగ్రవాదుల అభిమతం నెరవేర్చినట్టే అవుతుంది. నిజానికి వారు కోరుకునేది ఈ విద్వేషాన్నే! ఒకపక్క ఉగ్రవాదం అంతానికి దేశమంతా ఒక్కటై నిలబడాలని ప్రధాని పిలుపునిస్తుంటే తద్భిన్నంగా ప్రవర్తించటం విజ్ఞత అనిపించుకోదు.

# సంగీత సామ్రాజ్య రారాజు త్యాగరాజు

అసంఖ్యాక కీర్తనలకు ప్రాణం పోసి, కర్ణాటక సంగీతంలోని నియమాలను సోదాహరణంగా నిరూపించి, కర్ణాటక సంగీతానికి మూల స్తంభమై, త్రైమూర్త్య వాగ్గేయకారులలో ఒకరై, నాదోపాసన ద్వారా, భగవంతుని తెలుసుకో వచ్చునని నిరూపించి, ఆరాధనీయులు అయినారు... త్యాగయ్య, త్యాగబ్రహ్మగా వినుతికెక్కిన వాగ్గేయ కారుడు కాకర్ల త్యాగరాజు, త్యాగయ్య కీర్తనలు, శ్రీరామునిపై ఆయనకుగల విశేష భక్తిని, వేదాలపై, ఉ పనిషత్తులపై ఆయనకున్న జ్ఞానాన్ని తెలియ పరుస్తాయి. ఉపనయనం తరువాత తండ్రిగారి బోధలు, 18వ ఏట రామకృష్ణానంద పరబ్రహ్మం ఉపదేశం చేసిన రామ షడక్షరీ మంత్ర ప్రభావం, తల్లి అలవర్చిన భక్తి సంగీతాలు బాల్యంలోనే బీజాంకురాలై త్యాగ రాజస్వామి వారిలో మూర్తీభవించాయి. నేటి ఆంధ్రప్రదేశ్ లోని ప్రకాశం జిల్లా కంభం మండలం కాకర్ల గ్రామంలో, 1767 లో మే 4న, తెలుగు వైదిక కుటుంబీకులైన కాకర్ల రామబ్రహ్మం, సీతమ్మ పుణ్య దంపతులకు త్యాగరాజు మూడవ సంతానంగా జన్మించారు. ఆయన జన్మనామం కాకర్ల త్యాగ బ్రహ్మం. ములకనాడు తెలుగు బ్రాహ్మణులు, త్రిలింగ వైదీకులు, అయన పూర్వీకులు ప్రస్తుత ప్రకాశం జిల్లా కంభం మండలంలో కాకర్ల అను గ్రామం నుండి తమిళ దేశానికి వలస వెళ్లారు. తండ్రి తంజావూరు ప్రభువు శరభోజి వద్ద ఉండే వారు. తాత గిరిరాజ కవి. త్యాగ బ్రహ్మం విద్యకోసం, తిరువారూర్ నుండి తిరువయ్యూరు వెళ్లారు. అక్కడ సంస్కృతం, వేద వేదాంగములు ఆమూలాగ్రంగా పఠించి, శొంఠి వెంకట రమణయ్య వద్ద, భక్తిశ్రద్ధలతో సంగీతంలో ప్రావీణ్యం సంపాదించు కున్నారు. తండ్రి పిన్న వయసు నందే స్వర్గ ప్రాప్తి నొందగా, అన్నదమ్ముల మధ్య భాగ పరిష్కారంలో, తమ వంతు వచ్చిన, శ్రీరామ లక్ష్మణ కుల విగ్రహాలను పూజిస్తూ, "ఉ ఛ" వృత్తి స్వీకరించి, ఇష్ట దైవమైన శ్రీ రాముని పై కృతుల రచనలో అధికభాగం గడిపారు. త్యాగయ్య 96 కోట్ల శ్రీరామ నామ జపం ఆచరించి భగవద్దర్శనం, ఆశీర్వచనం పొందారని చెబుతారు.

## సంపాదకీయం

# చివరకు కులగణన వైపే మొగ్గు

కులగణన ప్రతిపాదనపై గత కొన్నేళ్లుగా కారాలూ మిరియాలూ నూరుతూ వచ్చిన బీజేపీ నేతృత్వంలోని ఎన్డీయే ప్రభుత్వం ఎట్టకేలకు తన వైఖరి మార్చుకుంది. వచ్చే జనగణనతోపాటే కులగణన కూడా చేయాలని ప్రధాని నరేంద్ర మోదీ అధ్యక్షతన జరిగిన రాజకీయ వ్యవహారాల కేబినెట్ కమిటీ భేటీ బుధవారం నిర్ణయించటం దేశ చరిత్రలో ఒక కీలకమైన మలుపు. అయితే ఇప్పటికే అయిదేళ్లుగా వాయిదా పడుతూవస్తున్న జనగణన ఎప్పుడు ప్రారంభిస్తారన్న అంశంలో స్పష్టత లేదు. స్వాతంత్ర్యానంతరం అణగారిన కులాలు సైతం విద్యావకాశాలను అందుకోవటం, ఉన్నతోద్యోగాలు సాధించటం వంటి పరిణామాల కారణంగా ఆ వర్గాల్లో చైతన్యం పెరిగింది. జనాభా దామాషా ప్రాతిపదికన అవకాశాలు దక్కటం లేదన్న అసంతృప్తి ఎక్కువైంది. అందుకే కులగణన జరపాలన్న డిమాండ్ ముందుకొచ్చింది. దేశంలో దీన్ని మొట్టమొదట స్వాగతించిన రాష్ట్రం ఆంధ్రప్రదేశ్. 2021లో వైఎస్ జగన్‌మోహన్ రెడ్డి నాయకత్వంలోని ప్రభుత్వం కులగణన జరపాలని కేంద్రాన్ని కోరుతూ అసెంబ్లీలో తీర్మానంచేసి పంపింది. 2024 జనవరిలో గ్రామ, వార్డు సచివాలయాల ద్వారా వేగవంతంగా, శాస్త్రీయంగా కులగణన నిర్వహించారు. బిహార్, కర్ణాటక, తెలంగాణ రాష్ట్రాలు సైతం కులగణన చేశాయి. అయితే బీజేపీ మొదటినుంచీ ఈ డిమాండును వ్యతిరేకించింది. 2021 జులై 20 నాడు పార్లమెంటులో సభ్యులు అడిగిన ప్రశ్నకు జవాబిచ్చిన ఆనాటి కేంద్ర హోంశాఖ సహాయమంత్రి నిత్యానందరాయ్ 'జనగణనలో ఎప్పటిలా ఎస్సీ, ఎస్టీ వర్గాల జనాభా లెక్కల సేకరణ మినహా ఇతర కులాల లెక్కింపు జరపరాదన్నది కేంద్రప్రభుత్వ విధానపరమైన నిర్ణయం' అని ప్రకటించారు. బయట ఎక్కడా నేరుగా కులగణనను వ్యతిరేకిస్తూ బీజేపీ నేతలు ప్రకటనలు చేయకపోయినా, సమాజాన్ని విచ్ఛిన్నం చేయటానికి కాంగ్రెస్ కులాన్ని ఉపయోగించుకుంటున్నదని విమర్శించేవారు. మొన్నటికి మొన్న పహల్‌గామ్‌లో ఉగ్రవాదులు నావికాదళ లెఫ్టినెంట్ వినయ్ నర్వాల్‌ను మతం ఏమిటో కనుక్కుని కాల్చిచంపటాన్ని ప్రస్తావించి 'వారడిగింది మతం... కులంకాదు' అని ఛత్తీస్‌గఢ్ బీజేపీ ట్వీట్ చేసింది. అయితే కులగణన చేయటమే సరైందని ఆరెస్సెస్ భావిస్తున్నదని రెండు నెలల క్రితం ఒక ఆంగ్లపత్రిక వెల్లడించినప్పటినుంచీ దీనిపై కేంద్రం సానుకూల నిర్ణయం తీసుకోవచ్చున్న అంచనాలు మొదలయ్యాయి. జనాభా లెక్కలతోపాటు కులగణన కూడా జరిగితే దేశంలో దాదాపు వందేళ్ల తర్వాత ఆ ప్రక్రియ మళ్లీ అమల్లోకొచ్చినట్టవుతుంది. ఆఖరుసారి వలస పాలకుల హయాంలో 1931లో కులాలవారీ జనాభా లెక్కేశారు. అప్పట్లో 4,147 కులాలున్నట్టు తేల్చారు. 1901లో ఈ సంఖ్య 1,646. తర్వాత 1941లో కూడా కొంతవరకూ జనాభా లెక్కల్లో కులాన్ని గణించారుగానీ రెండో ప్రపంచయుద్ధ కారణంగా మధ్యలోనే ఆగిపోయింది. స్వాతంత్ర్యానంతరం ఎస్సీ, ఎస్టీల వివరాలు మాత్రమే సేకరిస్తున్నారు. పీపుల్ ఆఫ్ ఇండియా ప్రాజెక్టు 1992లో జరిపిన ఒక సర్వే ప్రకారం దేశంలో 4,635 కులాలున్నాయి. 2010లో అప్పటి ప్రధాని మన్మోహన్ సింగ్ కులగణన నిర్వహిస్తామని వాగ్దానం చేశారు. అనంతరం సాంఘికార్థిక సర్వేకింద 2011%-%12 మధ్య ఆ లెక్కలు తీశారు. కానీ ఆ డేటాను బయటపెట్టలేదు. ఇటీవల జనగణనపై కాంగ్రెస్ పట్టుబట్టడం మొదలైంది. మతంపై ప్రధానంగా కేంద్రీకరించే బీజేపీ ఇందుకు ససేమిరా సమ్మతించబోదని, అందువల్ల ఎన్నికల్లో కులగణన తనకు ప్రధాన ఆయుధంగా మారుతుందని ఆ పార్టీ భావించింది. కానీ బీజేపీ హఠాత్తుగా మనసు మార్చుకోవటంతో కాంగ్రెస్‌కు చెప్పుకోదగ్గ నినాదం లేకుండా పోయింది. అణగారిన కులాలు అడిగాయని కాదు... కులం ఒక వాస్తవం అయినప్పుడూ, సమాజంపై దాని ప్రభావం అమితంగా వున్నప్పుడూ ఎవరి సంఖ్య ఎంతో తేల్చటం ప్రభుత్వాల బాధ్యత. ఇన్నాళ్లూ దాన్ని విస్మరించారు. ఇందువల్ల రెండు రకాల సమస్యలు ఉత్పన్నమవుతున్నాయి. సంక్షేమ ఫలాలు లక్షిత వర్గాలకు సరిగా చేరటం లేదు. ఇప్పటికీ విద్యాగంధం అంటని, ప్రభుత్వ పథకాల సంగతే తెలియని కులాలవారు గణనీయంగావున్నారు. ఫలితంగా బడ్జెట్‌లలో గర్వంగా ప్రకటించుకునే పథకాలు ఆచరణలో నిరుపయోగం అవుతున్నాయి. ఇక ఇంద్ర సాహ్ని కేసులో రిజర్వేషన్లు 50 శాతం మించరాదన్న సుప్రీంకోర్టు నిర్ణయం కోటా పెంపు ప్రయత్నాలకు అవరోధమవుతోంది. సమస్య వుందని ప్రభుత్వాలకు తెలిసినా, కొత్తగా తెరపైకొస్తున్న కులాలకు న్యాయం చేద్దామనుకున్నా అసాధ్యమవుతున్నది. అన్ని రంగాల్లోనూ ఆధిపత్య కులాల హవా కొనసాగుతోంది. సమయానుకూల నిర్ణయాలు తీసుకోవటంలో, గాలివాలుకు అనుగుణంగా దూసుకెళ్లటంలో బీజేపీ దరిదాపుల్లోకొచ్చే రాజకీయపక్షం మరొకటి లేదు. వాస్తవానికి గత లోక్‌సభ ఎన్నికల ముందూ... మహారాష్ట్ర, హరియాణా అసెంబ్లీ ఎన్నికల సందర్భాల్లో కులగణనపై కేంద్రం నిర్ణయం ప్రకటిస్తుందని అందరూ భావించారు. అలాచేస్తే కాంగ్రెస్ డిమాండుకు తలొగ్గినట్టయ్యేది. పహల్‌గామ్ మారణకాండపై దేశవ్యాప్తంగా ఆగ్రహావేశాలు మిన్నంటుతున్నవేళ కులగణన నిర్ణయం తీసుకోవటంతో అది తన ఘనతేనని కాంగ్రెస్ చెప్పుకునే పరిస్థితి లేకుండాపోయింది. పైగా కేంద్రంలో ఎక్కువకాలం అధికారంలోవున్నా కులగణన జోలికి పోకపోవటం... 2011%-%12లో ఆ పని చేసినా దాన్ని సామాజికార్థిక సర్వేగా చెప్పటం ఆ పార్టీకి పెద్ద మైనస్. బిహార్ ఎన్నికలు సమీపిస్తున్నవేళ తీసుకున్నా తాజా

# ప్రపంచంలోనే అత్యధిక ఫ్లోరైడ్ ఉన్న ప్రాంతం మునుగోడు నియోజకవర్గం

## ఇరిగేషన్ కి అత్యధిక నిధులు కేటాయించి మునుగోడు నియోజకవర్గానికి న్యాయం చేయాలి

## కోమటిరెడ్డి రాజ్ గోపాల్ రెడ్డి




**మిర్యాలగూడ, మే 04( ప్రభాత సూర్య)** నల్గొండ జిల్లా, మిర్యాలగూడ పట్టణం ఎస్వీ కన్వెన్షన్ హాల్లో ఉమ్మడి నల్గొండ జిల్లా పరిధిలో నియోజకవర్గాల వారిగా సాగునీటి ప్రాజెక్టుల పనుల పురోగతిపై జరిగిన సమీక్ష సమావేశంలో పాల్గొన్నారు మునుగోడు శాసనసభ్యులు కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి. ఈ సందర్భంగా కొమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి మాట్లాడుతూ గత పది సంవత్సరాలుగా ఉమ్మడి నల్గొండ జిల్లా లో నీటి పారుదల ప్రాజెక్టులు నిర్లక్ష్యానికి గురయ్యాయి... పాలమూరు రంగారెడ్డి ప్రాజెక్టులో భాగంగా డిండి ఎత్తిపోతల పథకంలో మునుగోడు, దేవరకొండ నియోజకవర్గం లోని మూడున్నర లక్షల ఆయకట్టుకు నీరు ఇచ్చే ప్రాజెక్టులకు గత ప్రభుత్వాలు ఎక్కడినుండి నీటి తీసుకురావాలనేది నిర్ణయించలేదు. కానీ ప్రజా ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక ఏదుల రిజర్వాయర్ నుండి డైరెక్ట్ గా నీటిని తీసుకునే విధంగా నిధులు మంజూరు చేసి టెండర్లను పిలిచి పనులను మొదలుపెట్టినందుకు ఉత్తమ్ కుమార్ రెడ్డి కి ధన్యవాదాలు మునుగోడు నియోజకవర్గంలోని నారాయణపూర్, చౌటుప్పల్ మండలాలకు నీటి లభ్యత వనరులు లేవు నారాయణపూర్, చౌటుప్పల్ మండలాలకు శివన్నగూడెం రిజర్వాయర్ నుండి ఎత్తిపోతల పథకం ద్వారా నీరివ్వాలని కోరుతున్నాను. బ్రాహ్మణవెళ్ళేంల ప్రాజెక్టు ద్వారా మునుగోడు మండలంలోని కిస్టాపురం వరకు లెఫ్ట్ మెయిన్ కెనాల్ ని విస్తరించి మునుగోడు మండలంలోని అన్ని చెరువులను నింపే విధంగా నీటిని అందించాలని కోరుతున్నాను. మునుగోడు నియోజకవర్గ వ్యాప్తంగా 501 ట్యాంకులు ఉన్నాయి, ఆ గొలుసుగట్టు చెరువులకు ఫీడర్ చానల్స్ సరిగా లేవు, చెరువుల్లో పూడిక నిండిపోయింది.
111 రోడ్లు కేటాయించి మునుగోడు నియోజకవర్గంలో ఉన్న చెరువులను పునరుద్ధరించాలి. ప్రపంచంలోనే అత్యంత ఎక్కువగా ఫ్లోరైడ్ ఉన్న ప్రాంతం మునుగోడు నియోజకవర్గం ఈ ప్రాంతం పై ప్రత్యేక శ్రద్ధ చూపించి ఎక్కువ నిధులు కేటాయించి మునుగోడు నియోజకవర్గానికి న్యాయం చేయాలని మంత్రి ఉత్తంకుమార్ రెడ్డి ని కోరుతున్నా... ఈ కార్యక్రమంలో మంత్రులు ఉత్తంకుమార్ రెడ్డి, కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి, శాసనమండలి చైర్మన్ గుత్తా సుఖేందర్, ఎంపీలు చామల కిరణ్ కుమార్ రెడ్డి,కుందురు రఘువీరా రెడ్డి, మిర్యాలగూడ బత్తుల లక్ష్మారెడ్డి, ఎమ్మెల్యే నాగార్జునసాగర్ ఎమ్మెల్యే జైవీర్ రెడ్డి, దేవరకొండ ఎమ్మెల్యే బాలు నాయక్, ఎమ్మెల్సీ నేలికంటి సత్యం, సబ్ కలెక్టర్ ఎం నారాయణ్ అమిత్, డి.ఎస్ పి కే రాజశేఖరరాజు, అధికారులు, పార్టీ రాష్ట్ర నాయకులు, జిల్లా నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## అందెల శ్రీరాములకు శుభాకాంక్షల వెల్లువ

### సన్మానించి శుభాకాంక్షలు తెలిపిన తులసి ముఖేష్, గాజుల మధు




**బాలాపూర్, సూర్య :** బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు, మహేశ్వరం నియోజకవర్గ బిజెపి ఇన్చార్జ్ అందెల శ్రీరాములు జన్మదిన సందర్భంగా నియోజకవర్గ బిజెపి కార్యాలయంలో మిత్ర బ్లడ్ బ్యాంక్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసినటువంటి మెగా రక్తదాన శిబిరానికి శ్రీరాములు హాజరై తనవంతుగా రక్తదానం చేసి శిబిరాన్ని ప్రారంభించారు.
అనంతరం మీర్పేట్ మున్సిపల్ బిజెపి 2 అధ్యక్షులు తులసి ముఖేష్ ముదిరాజ్ ఆధ్వర్యంలో శాలువాతో సన్మానించి జన్మదిన శుభాకాంక్షలు తెలపడం జరిగినది. ఈ కార్యక్రమానికి కార్పొరేషన్ బిజెపి ప్రధాన కార్యదర్శి గాజుల మధు, కాశీరామ్ యాదవ్, సుల ప్రభాకర్, జగన్ ముదిరాజ్, సిద్దాల శ్రీనివాస్, గౌరీ శంకర్, రాఘవేందర్ గౌడ్, మల్లేష్, ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

## నృత్య ప్రదర్శనలో పాల్గొన్న విద్యార్థులకు ఘన సన్మానం





**సంస్థాన్ నారాయణపుర్,మే 04( ప్రభాత సూర్య ):** తెలుగు సంస్కృతి సాహితి ఆధ్వర్యంలో హైదరాబాద్ చిక్కడపల్లిలోని త్యాగరాజ గాన సభలో నిర్వహించినటువంటి సంస్కృతిక కార్యక్రమంలో నరేష్ డాన్స్ అకాడమీ నుంచి సంస్థాన్ నారాయణపుర్ గ్రామానికి చెందినటువంటి విద్యార్థులు పాల్గొనడం జరిగింది. విద్యార్థులు నృత్య ప్రదర్శన చాలా చక్కగా చేయగా అభినందిస్తూ శాలువాతో ఘనంగా సన్మానించారు. ఈ నృత్య ప్రదర్శనలో విద్యార్థులు భోగ వైష్ణవి,చిలువేరు తపస్య, అలిసేరు ఉజ్వల, పొట్ట ప్రేమ్ భార్గవ్, గొల్లూరి శివ సాయి పాల్గొన్నారు.

## కుక్కల దాడిలో మేకలు మృతి...



**సంస్థాన్ నారాయణపుర్,మే 04( ప్రభాత సూర్య):** యాదాద్రి భువనగిరి జిల్లా సంస్థాన్ నారాయణపుర్ మండలం పుట్టపాక గ్రామ పరిధిలోని బట్టోన్ భాయ్ గూడెంలో శనివారం అర్ధరాత్రి మేకల మందపై కుక్కలు దాడి చేసిన ఘటనలో 13 మేకలు మృతిచెందగా మరో 10 మేకలు తీవ్రంగా గాయపడినట్లు ఆదివారం మేకల యజమాని ఈదుల శ్రీకాంత్ తెలిపారు. చనిపోయిన మేకల విలువ సుమారుగా లక్ష యాభై వేల రూపాయల వరకు ఉంటుందని, గాయాలైన మరికొన్ని మేకల పరిస్థితి విషమంగా ఉందని తమను ప్రభుత్వం ఆదుకోవాలని వేడుకున్నారు.

## కడ్తాల్ మండల జర్నలిస్ట్ సంఘం అధ్యక్షుడిగా రామకృష్ణ




**కల్వకుర్తి, సూర్య :** రంగారెడ్డి జిల్లా కడ్తాల్ మండల జర్నలిస్టుల సమావేశం ఆదివారం మైసిగండి మైసమ్మ ఆలయం వద్ద నిర్వహించారు. ఈ సమావేశానికి మండలంలోని వివిధ పత్రికల విలేకరులు హాజరయ్యారు. ఈ సమావేశంలో జర్నలిస్టుల సమస్యలపై చర్చించారు. అనంతరం మైసిగండి మైసమ్మ అమ్మవారిని దర్శించుకొని ప్రత్యేక పూజలు చేశారు. అదే విదంగా నూతన కార్యవర్గాన్ని ఆలయ నిర్వాహకులు సన్మానించారు. ఈ సందర్బంగా నూతన గౌరవ అధ్యక్షులు తిరుపతి గౌడ్, అధ్యక్షులు రామకృష్ణ మాట్లాడారు. తమపై నమ్మకం ఉంచి తమ ఎన్నికకు సహకరించిన పాత్రికేయ మిత్రులకు ధన్యవాదాలు తెలిపారు. కడ్తాల్ మండల విలేకరుల సమస్యలు, హక్కుల సాధన కోసం నిరంతరం కృషి చేస్తామని తెలిపారు. గౌరవ అధ్యక్షులుగా తిరుపతి గౌడ్, అధ్యక్షులుగా రామకృష్ణ, ప్రధాన కార్యదర్శిగా గిరిధర్, కార్యదర్శిగా సురేందర్ గౌడ్, కోశాధికారిగా మహేష్ తో పాటు మరి కొందరు సభ్యులుగా ఎన్నుకున్నారు.

## బీజేపీ నేత అందెల శ్రీరాములు యాదవ్‌కు కోళ్ల పడకల్ బీజేపీ నేతల జన్మదిన శుభాకాంక్షలు.



**మహేశ్వరం, సూర్య :** భారతీయ జనతా పార్టీ మహేశ్వరం నియోజకవర్గం ఎమ్మెల్యే అభ్యర్థి అందెల శ్రీరాములు యాదవ్ జన్మదినాన్ని పురస్కరించుకుని బీజేపీ రాష్ట్ర నాయకుడు ఇప్పలపల్లి శివ ప్రకాష్ రెడ్డి స్వయంగా ఆయనను కలిసి హృదయపూర్వకంగా జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా శివ ప్రకాష్ రెడ్డి మాట్లాడుతూ సమాజానికి సేవ చేయాలన్న మహత్యయంతో ప్రజలతో నిత్యం మమేకమై పని చేస్తున్న అందెల శ్రీరాములు యాదవ్ నాయకత్వం ప్రజలకు మార్గదర్శకంగా నిలుస్తోంది. ఆయన జన్మదినం సందర్భంగా ఆయన రాజకీయ ప్రస్థానంలో మరిన్ని విజయాలు చేకూరాలని ఆకాంక్షిస్తున్నాము. భవిష్యత్తులో మహేశ్వరం ప్రజల ఆకాంక్షలకు న్యాయం చేయగలిగే నాయకుడిగా మరింత ఎదగాలని మనస్ఫూర్తిగా కోరుకుంటున్నాము. ఈ కార్యక్రమంలో మహేశ్వరం మండల బీజేపీ కార్యదర్శి బండ భిక్షపతి, కోళ్లపడకల్ బూత్ అధ్యక్షుడు ఆవుల నరేష్, గ్రామ యువ నాయకులు మారేగొని లక్ష్మీపతి గౌడ్, ఎలుకటి నరేష్, ఆవుల తరుణ్, నాగుల సుధాకర్ తదితరులు పాల్గొన్నారు.

## ఐకెపి కేంద్రాలను సందర్శించిన మార్కెట్ కమిటీ చైర్మన్ ఉబ్బు వెంకటయ్య



**చౌటుప్పల్,మే 04( ప్రభాత సూర్య):** యాదాద్రి భువనగిరి జిల్లా చౌటుప్పల్ మండలం లోని దండు మల్కాపూరం, దేవలమ్మ నాగారం, అల్లాపురం, ఏనుగంటి తండా గ్రామలలో ఏర్పాటుచేసిన ఐకెపి కేంద్రాలను ఏఎంసి చైర్మన్ ఉబ్బు వెంకటయ్య ఆదివారం సందర్శించి అక్కడ రైతులతో మాట్లాడారు. రానున్న 2, 3 రోజులలో వర్ష సూచన ఉన్నందు వలన రైతులు జాగ్రత్తగా ఉండాలని తెలిపారు. అదేవిధంగా కాంట లలో ఎలాంటి లోపాలు లేకుండా రైతులను మోసం చేయవద్దని అన్నారు. అనంతరం ఆయన మాట్లాడుతూ... తుకాలు 41 కేజీ లు పెట్టాలి అని అన్నారు. తూకం చెయ్యగానే వెంటనే లోడింగ్ చెయ్యాలి అని తెలిపారు. మ్యాచుర్ 16 నుండి 17 వరకు రావాలని అన్నారు. కొనుగోలు చేసే మహిళల కృష్ణ సంఘానికి రైతులు సహకరించాలని కోరారు. వర్షం వచ్చే సూచనలు వున్నాయి కాబట్టి రైతులు ధాన్యాన్ని జాగ్రత్త పరుచుకోవాలి అని అన్నారు. ఎ ధాన్యానికైనా ప్రభుత్వం 2320 లకు కొనుగోలు చేస్తుందని తెలిపారు. రైతులు, దలారులకు తమ ధాన్యాన్ని అమ్మడం వలన నష్టపోతారని అన్నారు. రైతులు తమ ధాన్యాన్ని ప్రభుత్వం ఏర్పాటు చేసినటువంటి కొనుగోలు కేంద్రాలకు తమ ధాన్యాన్ని తీసుకొని వచ్చి ప్రభుత్వం అందించే మద్దతు ధరను పొందాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో వైస్ చైర్మన్ ఆకుల ఇంద్రసేనా రెడ్డి, డైరెక్టర్ కరంటోతు శంకర్ నాయక్ లు ఎండి గౌస్ ఖాన్, పబ్బు శ్రీకాంత్ గౌడ్, బోయ వెంకట్, గ్రామ శాఖ అధ్యక్షులు మునుకుంట్ల రాజు, చందు తదితరులు పాల్గొన్నారు.

## ఎమ్మెల్యే వేముల వీరేశం నూతన గృహప్రవేశ కార్యక్రమంలో మునుగోడు ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజ్ గోపాల్ రెడ్డి



**నకిరేకల్, మే 04( ప్రభాత సూర్య):** నల్గొండ జిల్లా నకిరేకల్ నియోజకవర్గం నకిరేకల్ పట్టణం కేంద్రం లో శాసనసభ్యులు వేముల వీరేశం నూతన గృహప్రవేశ కార్యక్రమంలో పాల్గొని వీరేశం దంపతులకు అభినందనలు తెలిపిన మునుగోడు శాసనసభ్యులు కోమటిరెడ్డి రాజ్ గోపాల్ రెడ్డి ఈ కార్యక్రమంలో కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి అభిమానులు, రాష్ట్ర నాయకులు, జిల్లా నాయకులు, మండల నాయకులు, కార్యకర్తలు, నకిరేకల్ గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

## సర్పంచ్‌ల సంఘం జేఏసీ రాష్ట్ర అధ్యక్షులు సుర్వి యాదయ్య గౌడ్ కుమారుడు వివాహ వేడుకల్లో మాజీ ఎమ్మెల్సీ కర్నె ప్రభాకర్



**భూదాన్ పోచంపల్లి, మే 04( ప్రభాత సూర్య):** యాదాద్రి భువనగిరి జిల్లా భూదాన్ పోచంపల్లి మున్సిపాలిటీ కేంద్రంలో శ్రీ బాలాజీ ఫంక్షన్ హాల్ లో సంస్థాన్ నారాయణపూర్ మండల కేంద్రంలోని అల్లం దేవి చెరువు మాజీ సర్పంచ్, సర్పంచ్ ల సంఘం జేఏసీ రాష్ట్ర అధ్యక్షులు సుర్వి యాదయ్య గౌడ్ కుమారుడి వివాహ వేడులకు హాజరై నూతన వధూవరులను ఆశీర్వదించిన మాజీ ఎమ్మెల్సీ కర్నె ప్రభాకర్. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ రాష్ట్ర నాయకులు కొండ గిరి గౌడ్, బ్రహ్మం, పాశం రాము, రిపోర్టర్ చిలుకూరి శీను, వివిధ పార్టీలకు చెందిన నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

## టియూడబ్ల్యూజే రంగారెడ్డి జిల్లా సంయుక్త కార్యదర్శిగా ఆంజనేయులు

### జర్నలిస్టుల సమస్యల పరిష్కారానికి కృషి చేస్తా



**బాలాపూర్, సూర్య :** టియూడబ్ల్యూజే (ఐజేయూ) రంగారెడ్డి జిల్లా సంయుక్త కార్యదర్శిగా బొల్లంపల్లి ఆంజనేయులు ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. మహేశ్వరం నియోజకవర్గం ప్రజాతంత్ర దిన పత్రిక రిపోర్టర్ గా ప్రస్తుతం పనిచేస్తున్నారు. ఈ సందర్భంగా ఆంజనేయులు మాట్లాడుతూ దాదాపు 2008 నుంచి ప్రజా శక్తి, ఈనాడు, ఆంధ్రభూమి వంటి వివిధ పత్రికలో పనిచేస్తున్న నాటి నుండి టియూడబ్ల్యూజే సంఘంలో సభ్యత్వం తీసుకొని, క్రియాశీలకంగా పని చేస్తున్నట్లు చెప్పారు. దీర్ఘకాలంగా పని చేస్తున్న కారణంగా సంఘం పెద్దలు గుర్తించి నాకు రంగారెడ్డి జిల్లా టియూడబ్ల్యూజే సంయుక్త కార్యదర్శిగా అవకాశం కల్పించినట్లు చెప్పారు. ఈ అవకాశం కల్పించిన రాష్ట్ర కార్యదర్శి, రంగారెడ్డి జిల్లా మాజీ అధ్యక్షులు కే.శ్రీకాంత్ రెడ్డి, జిల్లా అధ్యక్షుడు సలీం పాషా, ప్రధాన కార్యదర్శి మేకల సత్యనారాయణతో పాటు అందుకు పూర్తి సహాయ సహకారాలు అందించిన రంగారెడ్డి జిల్లా జర్నలిస్టు యూనియన్ మాజీ అధ్యక్షుడు ఆనంతుల శ్రీనివాస్ కు హృదయపూర్వక ధన్యవాదాలు తెలుపుతున్నాను. రాష్ట్ర నాయకత్వం సూచనలు, సలహాలు, ఆదేశాల మేరకు జర్నలిస్టుల సమస్యలపై రాజీ లేని పోరాటం చేస్తానని హామీ ఇస్తున్నట్లు చెప్పారు.

## జాజుల శ్రీనివాస్ గౌడ్ సన్మానించిన బీసీ సంఘాల నేతలు



**సంస్థాన్ నారాయణపూర్, మే 04( ప్రభాత సూర్య ):** గత కొన్ని సంవత్సరాలుగా బీసీ సంక్షేమ సంఘం జాతీయ అధ్యక్షులు జాజుల శ్రీనివాస్ గౌడ్ అన్నగారు నిర్విరామముగా చేసిన ఉద్యమ ఫలితమే ఈ విజయం. ఏప్రిల్ 2 న ఢిల్లీ కేంద్రంగా జంతర్మంతర్ లో దాదాపు 2000 మంది బీసీ శ్రేణులతో జాజుల శ్రీనన్న నేతృత్వంలో జరిగిన బీసీల పోరు గర్జనపలితమే ఈరోజు కేంద్ర క్యాబినెట్ తీసుకుని నిర్ణయం అని ఈ సందర్భంగా జాజుల శ్రీనివాస్ గౌడ్ నీ శాలువాతో సన్మానించిన బీసీ యువజన సంఘం మునుగోడు నియోజకవర్గ అధ్యక్షులు వీరమళ్ళ కార్తీక్ గౌడ్ మాట్లాడుతూ మన ఉద్యమం ఇంతటితో ఆగకుండా మేమెంతో మాకు అంత వాటా మనకు దక్కేంతవరకు మన ఉద్యమం కొనసాగుతూనే ఉండాలి అప్పటివరకు జాజుల శ్రీను అన్నతో మనం కూడా అడుగులో అడుగు కోరారు. ఈ కార్యక్రమంలో బీసీ సంక్షేమ సంఘం మండల అధ్యక్షుడు బొలెపల్లి లక్ష్మణ్, యువజన సంఘం ఉపాధ్యక్షుడు కొల్లూరు నవీన్, బీసీ యువజన సంఘం నియోజవర్గ నాయకులు శ్రీకాంత్ , జాజుల భాస్కర్, కొండ రవీందర్, జాజుల రవీందర్, రామ కృష్ణ, ప్రవీణ్, రాము తదితరులు పాల్గొన్నారు

# రాపిడో రయ్ రయ్!



**సూర్యాపేట టౌన్ :** మనం ఒక చోటు నుంచి మరో చోటుకు వెళ్లాలంటే బస్సులేదా ఆటో, సొంత వాహనం అవసరం. కానీ ఇప్పుడు రాపిడో యాప్‌లో బుక్ చేసుకుంటే వాహనం మన ముందుకొచ్చి ఆగుతుంది. గమ్య స్థానానికి చేర్చుతుంది. ఇప్పటి వరకు నగరాలకే పరిమితమైన ఇలాంటి బైక్ ట్యాక్సీ సర్వీసులు ఇప్పుడు జిల్లా కేంద్రాలకు విస్తరించాయి. వీటి రాకతో ప్రజలకు సౌకర్యవంతమైన సేవలు అందుతున్నాయి. ప్రస్తుతం రాపిడో యాప్‌లో బైక్, ఆటో సేవలు అందుబాటు లోకి వచ్చాయి. దీని ద్వారా నిరుద్యోగులకు ఉపాధి దొరుకుతోంది.

భువనగిరి టౌన్ ఉమ్మడి జిల్లాలోని నల్లగొండ, సూర్యాపేట, భువనగిరిలో 'రాపిడో' సేవలు అందుబాటులోకి వచ్చాయి. ఆయా పట్టణాల పరిధిలో ఎక్కడి నుంచి ఎక్కడికైనా వెళ్లేందుకు రాపిడో యాప్ ద్వారా ఆటో, బైక్ బుక్ చేసుకుంటే చాలు మన ఇంటి దగ్గరకే ఆటో, బైక్ వచ్చి మనల్ని పికప్ చేసుకుంటాయి. అందుకు ముందుగా మనం చేయవలసిందల్లా మన సెల్‌ఫోన్‌లోని 'ప్లే స్టోర్' నుంచి 'రాపిడో' యాప్‌ను డౌన్‌లోడ్ చేసుకోవాలి. అనంతరం కొన్ని ఆప్షన్స్ పూరించాక అది మన సేవలకు సిద్ధమవుతుంది. మనం ఎక్కడికైనా వెళ్లాలనుకుంటే యాప్ ఓపెన్ చేస్తే వెళ్లే లోకేషన్ అడుగుతుంది. దాన్ని పూరించాక, ప్రయాణ చార్జీని తెలుపుతుంది. మనకు సమ్మతమైతే వెంటనే ఓకే ఆప్షన్ నొక్కగానే వాహనం మన దగ్గరకు ఎన్ని నిమిషాల్లో చేరుకుంటుందో తెలియజేస్తుంది. వాహనం రాగానే మనల్ని పికప్ చేసుకుని, గమ్య స్థానానికి చేరుస్తుంది. ఇది పట్టణ ప్రజల రవాణా సౌకర్యార్థం, నిరుద్యోగుల ఉపాధికి బాసటగా నిలుస్తోంది.

**నల్లగొండలో 90 వాహనాలు**

నల్లగొండ పట్టణంలో రాపిడోలో 90 వరకు వాహనాలు నడుస్తున్నాయి. పట్టణం పరిధిలో ప్రస్తుతం కేశరాజుపల్లి, ఎస్‌ఎల్‌బీసీ, కతాల్‌గూడ, పానగల్లు, ఎంజీ యూనివర్సిటీ వరకు ఈ సేవలు కొనసాగుతున్నాయి. డిమాండ్ పెరిగితే ఇంకా విస్తరించే అవకాశం ఉంది. రాపిడో సర్వీసులు భువనగిరి, యాదగిరిగుట్ట, బీబీనగర్ పట్టణాల్లోనూ అందుబాటులోకి వచ్చాయి. వీటి రాకతో ప్రజలకు ఎంతో సౌకర్యవంతమైన సేవలు అందుతున్నాయి. యాదిరిగుట్ట నుంచి ఎయిమ్స్ వరకు ఆటో, బైక్ సెలవు అందుబాటులో రావడంతో పాటు, బీబీనగర్ ఎయిమ్స్ నుంచి కార్లు కూడా అందుబాటులో వచ్చాయి. సూర్యాపేటలో ప్రస్తుతం రాపిడోలో 30 బైక్‌లు, 20 గాఆటో ట్యాక్సీలు నడిపిస్తున్నారు. గతంలో సూర్యాపేట పట్టణం పరిసర ప్రాంతాలు చుట్టూ ఆరు కిలోమీటర్ల వరకు రాపిడో ట్యాక్సీలు నడిపించారు. ఇప్పుడు జిల్లా కేంద్రం నుంచి 50 కిలోమీటర్ల వరకు కూడా ట్యాక్సీలు నడిస్తున్నారు. దీంతో ప్రయణికులు వారు వెళ్లే ప్రాంతానికి రాపిడో బుక్ చేసుకుంటున్నారు.

**యువతకు ఉపాధి అవకాశం**

రాపిడో యాప్ ద్వారా నిరుద్యోగ యువత ఉపాధి పొందుతోంది. ముఖ్యంగా చిన్నచిన్న ఉద్యోగాలు లేదా ప్రైవేట్ కంపెనీల్లో పనిచేసే యువత పార్ట్‌టైంగా రాపిడో యాప్ ద్వారా ప్రయాణికులను చేరవేసి ఆదాయం పొందుతోంది. ముందుగా యువత రాపిడో కెప్టెన్ అనే యాప్ డౌన్‌లోడ్ చేసుకొని వాహన వివరాలు, లైసెన్స్, మొబైల్ నంబర్లను పొందుపర్చాలి. ఎవరైతే ప్రయాణికుడిగా దగ్గరగా ఉంటారో వారికి మెసేజ్ వెళ్లడంతో క్షణాల్లో అక్కడి వెళ్లి ప్రయాణికుడిని గమ్యస్థలం చేరుస్తున్నారు. ఫుల్‌టైం పని చేసేవారు రోజుకు రూ.700 నుంచి రూ.1000 వరకు సంపాదించే అవకాశం ఉంటుంది. అయితే వీరంతా ఆ డబ్బును వారంలో రెండుసార్లు మాత్రమే తమ ఖాతా నుంచి డ్రా చేసుకోవాల్సి

## విద్యార్థుల చూపు..
# ప్రభుత్వ డిగ్రీ కాలేజీల వైపు

**ఫలితమిస్తున్న గత బీఆర్ఎస్ ప్రభుత్వ సంస్కరణలు**
**ఏటేటా గణనీయంగా పెరుగుతున్న విద్యార్థుల ప్రవేశాలు**
**తాజాగా 28 కాలేజీల్లో ఏఈడీపీ ప్రారంభం**



**హైదరాబాద్ :** ఉన్నత విద్యలో తెలంగాణ ఆవిర్భావం అనంతరం ప్రభుత్వాలు చేపట్టిన చర్యలు, సంస్కరణలు సత్ఫలితాలనిస్తున్నాయి. ఏటేటా డిగ్రీ కాలేజీల్లో విద్యార్థుల ప్రవేశాలు పెరుగుతున్నా యి. 'దోస్త్' ప్రవేశపెట్టిన తర్వాత రాష్ట్రంలోని 136 కళాశాలల్లో గణనీయంగా పెరుగుదల కనిపిస్తున్నదని ఉన్నత విద్యాశాఖ అధికారులు చెబుతున్నారు. 2018-19లో 28,035 మంది విద్యార్థులు అడ్మిషన్లు తీసుకోగా, 2023-24 విద్యాసంవత్సరానికి 50, 477కు పెరిగాయి. అంటే ఏడేండ్లలో 22,442 మంది(80% వృద్ధి) ప్రవేశాలు పొందడమే ఇందుకు నిదర్శనమని చెబుతున్నారు.

**సీబీసీఎస్‌తో భారీగా పెరిగిన సంఖ్య..**

2019లో అప్పటి బీఆర్ఎస్ ప్రభుత్వం చాయిస్ బేస్డ్ క్రెడిట్ సిస్టమ్(సీబీసీఎస్)ను అమల్లోకి తీసుకువచ్చింది. దీంతో ఏకంగా ఒకే ఏడాదిలో 14,250 అడ్మిషన్లు పెరిగాయి. ఆ తర్వాత సైతం గణనీయ వృద్ధి నమోదవుతూ వస్తున్నది. తాజాగా 2024-25 విద్యాసంవత్సరం నుంచి రాష్ట్రంలోని 28 డిగ్రీ కాలేజీల్లో ఐటీల తరహాలో అప్రెంటిషిప్ ఎంబెడెడ్ డిగ్రీ ప్రోగ్రామ్(ఏబీఈడీ)ని అమలు చేయాలని నిర్ణయించారు. డిగ్రీ పూర్తిచేసిన వెంటనే ఉపా ధి అవకాశాలు మెరుగవుతాయని విద్యారంగ నిపుణులు భావిస్తున్నారు. మరింత మంది విద్యార్థులు ప్రభుత్వ డిగ్రీ కాలేజీల్లో చదివేందుకు ఆసక్తిచూపుతారని విశ్లేషిస్తున్నారు. విద్యార్థుల ప్రవేశాలను పెంచేందుకు ఉన్నతా ధికారుల ఆదేశాలతో అధికారులు చర్య లు తీసుకుంటున్నారు. విద్యార్థులు చదువు కొనసాగిస్తున్న సమయంలోనే కోర్సులకు సంబంధించి నైపుణ్యాలపై సాంకేతిక శిక్షణ ఇస్తున్నారు. బీకాం(బ్యాంకింగ్, ఫైనాన్షియల్ సర్వీసెస్ అండ్ ఇన్సూరెన్స్), బీఎస్సీ (టూరిజం అండ్ హాస్పిటాలిటీ ఆపరేషన్స్), బీఎస్సీ డిజిటల్/ఇండస్ట్రియల్ ఎలాక్ట్రానిక్స్, బీఎస్సీ (మార్కెటింగ్ అండ్ సేల్స్), బీఎస్సీ(ఫార్మాస్యుటికల్ మ్యాన్‌ఫ్యాక్చరింగ్ అండ్ క్వాలిటీ), బీబీఏ (కాంటెంట్ అండ్ క్రియేటివ్ రైటింగ్) కోర్సుల్లో ఈ అవకాశం కల్పించారు.

## అద్దెకు ఇల్లు పేరుతో..
# మేనత్త సొమ్ముకు మేన కోడలి పథకం

**హైదరాబాద్:** వారాసిగూడ చోరీ కేసులో ట్విస్ట్ చోటు చేసుకుంది. ఒక మహిళను కట్టేసి ఆమె ఒంటిపై ఉన్న నగలతో పాటు సొమ్మును అపహరించుకుని వెళ్లిన ఘటనలో మేనకోడలే నిందితురాలిగా తేలింది. మేనత్త సొమ్మును కాజేయాలని మేనకోడలు జ్యోతి పథకం రచించి ఆ ఇంటికి యువకుడ్ని పంపించి చోరీకి పాల్పడేలా పురిగొల్పింది. ఈ కేసులో జ్యోతిపాటు మరో ఇద్దరు నిందితుల్ని అదుపులోకి తీసుకున్నారు పోలీసులు. కాగా, గుర్తు తెలియని వ్యక్తులు ఇంటి యజమానురాలిని కట్టేసి నగలు, నగదుతో ఉడాయించిన సంఘటన వారాసిగూడ పోలీస్ స్టేషన్ పరిధిలో చోటు చేసుకుం ది. ఎస్సై సుధాకర్ కథనం మేరకు వివరాలిలా ఉన్నాయి. పార్శిగుట్టలోని ఓ ఇంట్లోని మొదటి అంత స్తులో పారిజాతం (56) అనే మహిళ నివాసముంటోంది. శుక్రవారం మధ్యాహ్నం ఆమె ఇంటికి వచ్చిన ఇద్దరు గుర్తుతెలియని వ్యక్తులు ఇల్లు అద్దెకు కావాలంటూ ఇంట్లోకి చొరబడ్డారు. తలుపులు గ యపెట్టి ఆమెను కత్తితో బెదిరించి కుర్చీలో కట్టేశాడా ఇంట్లో ఉన్న 30 గ్రాముల బంగారు నగలు, 6 మే నగదు, సెల్ ఫోన్ ను తీసుకుని పరారయ్యారు. కొా సేపటికి కట్లు విప్పుకుని బయటికి వచ్చి పారిజాతం చుట్టుపక్కల వారికి విషయం చెప్పింది స్థానికులతో కలిసి శుక్రవారం సాయంత్రం ఆమె వారాసిగూడ పోలీసులకు ఫిర్యాదు చేసింది. దీనిపై దర్యాప్తు చేపట్టగా మేనకోడలే నిందితురాలు అయ్యింది.




## కాలనాగులా కాటేస్తున్న కాంగ్రెస్ : వై సతీష్ రెడ్డి



హైదరాబాద్ : రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత రెడ్డి తెలంగాణ రెయిజింగ్ అంటూ పబ్లిసిటీ చేసుకుంటూ రాష్ట్రాన్ని మాత్రం తిరోగమన దిశలో తీసుకెళ్తున్నారు అని రెడ్కో మాజీ చైర్మన్, బీఆర్ఎస్ సోషల్ మీడియా కన్వీనర్ వై సతీష్ రెడ్డి మండిపడ్డారు. రాష్ట్రంలో విద్యుత్ వినియోగమే దీనికి నిదర్శనం అని పేర్కొన్నారు. సాధారణంగా అభివృద్ధి చెందుతున్న దేశాల్లో విద్యుత్ వినియోగం ఏటా 10 నుంచి 20 శాతం పెరుగుతూ పోతుంది. బీఆర్ఎస్ అధికారంలో ఉన్న పదేళ్లలో అలాగే పెరుగుతూ పోయింది. కానీ ఇప్పుడు రేవంత్ రెడ్డి ముఖ్యమంత్రి అయ్యాక.. విద్యుత్ వినియోగం నానాటికి తగ్గుతూ పోతోంది. 2024తో పోలిసతే 2025లో భారీగా విద్యుత్ వినియోగం తగ్గింది. 2024 మే 1న 10,879 మెగావాట్ల వినియోగం జరిగితే 2025 మే 1 న 9,811 మెగావాట్ల విద్యుత్ వినియోగం జరిగింది. అంటే 1068 మెగావాట్లు తగ్గింది అని సతీష్ రెడ్డి పేర్కొన్నారు. ఇక గతేడాది మే 2 న 10,218 మెగావాట్ల విద్యుత్ వినియోగం జరిగితే ఈ ఏడాది అది 9877 మెగావాట్లకు పడిపోయింది. అంటే 341 మెగావాట్లు తగ్గిం. గతేడాది మే 3న 9,290 మెగవాట్ల విద్యుత్ వినియోగించగా.. ఈ సారి అది 8510 మెగవాట్లకు పడిపోయింది. అంటే 780 మెగావాట్లు తగ్గింది. ఇలా రోజు రోజుకు విద్యుత్ వినియోగం తగ్గుతూ పోతోంది. కాంగ్రెస్ విధానాలతో కొత్త పరిశ్రమలు రావడం లేదు. కాంగ్రెస్ కమీషన్ల కక్కుర్తితో ఉన్న కంపెనీలు కూడా మనుగడ సాగించే పరిస్థితి లేకుండా పోయింది. కరెంటు కోతలు మొదలయ్యాయి. నిర్మాణ రంగం పూర్తిగా కుప్పకూలిపోయింది. హైడ్రా దెబ్బకు రియల్ ఎస్టేట్‌తో సహా నిర్మాణ రంగం పూర్తిగా నిర్వీర్యమైపోయింది. కొత్త ప్రాజెక్టులు మొదలు పెట్టాలంటే రియల్టర్లు%ౌ% వాటిని కొనాలంటే ప్రజలు బయపడే పరిస్థితి తీసుకొచ్చింది కాంగ్రెస్ ప్రభుత్వం. రైతుసంక్షేమ పథకాలను బందు పెట్టి.. వ్యవసాయ రంగాన్ని కుదేలు చేసింది. దీంతో మళ్లీ పొలాలు బీడుబారుతున్నాయి సతీష్ రెడ్డి ఆగ్రహం వ్యక్తం చేశారు. ఓ వైపు కాంగ్రెస్ నాయకులేమో తెలంగాణ రెయిజింగ్ అని గొప్పలు చెప్పుకుంటున్నారు. కానీ వాస్తవ పరిస్థితులు మాత్రం తెలంగాణ ఫాలింగ్ అని.. తెలంగాణ కుప్పకూలుతోందని స్పష్టం చేస్తున్నాయి. అధికారంలోకి వచ్చిన ఏడాదిన్నర కాలంలోనే రాష్ట్రాన్ని ఇలా తిరోగమన దిశలోకి తీసుకెళుతోంది కాంగ్రెస్ ప్రభుత్వం. అబద్దాలతో ప్రజలను మభ్యపెడుతూ.. సోషల్ మీడియాలో తప్పుడు ప్రచారాలు చేస్తూ.. ప్రతీదానికి బీఆర్ఎస్ ను బూచిగా చూపిస్తూ ప్రజల దృష్టి మరల్చేందుకు శతవిధాలా ప్రయత్నాలు చేస్తోంది. కానీ కాంగ్రెస్ తప్పులు లెక్కలతో సహా కనిపిస్తున్నాయి. తెలంగాణ తిరోగమనంలోకి వెళ్లిపోతోందని.. మళ్లీ సమైక్య రాష్ట్రంలో చూసిన చిమ్మచీకటి రోజులు రావడానికి ఎన్నో రోజులు పట్టేలా లేదనేది కూడా అర్థమవుతోంది. కాంగ్రెస్ అంటేనే కరెంటు కోతలు.. కాంగ్రెస్ అంటేనే కన్నీళ్లు.. కాంగ్రెస్ అంటేనే కష్టాలు అనేది మరోసారి రుజువు అవుతోంది. వీటన్నింటికి ప్రజలు తప్పకుండా సమాధానం చెబుతారు. కాలనాగులా తెలంగాణను కాటేస్తున్నా కాంగ్రెస్ తలమీద కొట్టి పాతాళంలో పాతిపెట్టే రోజులు కూడా దగ్గరలోనే ఉన్నాయని సతీష్ రెడ్డి ధ్వజమెత్తారు.

## యువత అన్ని రంగాల్లో రాణించాలి
## ఎమ్మెల్యే రాజేష్ రెడ్డి




**బిజినేపల్లి :** యువత చెడు అలవాట్లకు బానిస కాకుండా,అన్ని రంగాల్లో మంచి ప్రతిభ కనబరిచి రాణించాలని ఎమ్మెల్యే రాజేష్ రెడ్డి అన్నారు. ఆదివారం మండలంలోని పాలెం గ్రామంలో జమాత్ ఇస్లామి హింద్ ఆధ్వర్యంలో మైనార్టీ విద్యార్థులకు నిర్వహిస్తున్న స్కిల్ డెవలప్‌మెంట్ విద్యా అవగాహన సదస్సులో పాల్గొన్నారు. అనంతరం సమీపంలోనే ఉన్న దర్గా వద్ద ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మైనార్టీ నాయకులు జహంగీర్, మార్కెట్ కమిటీ డైరెక్టర్ నజీర్ నాయకులు రాములు, ఖలీల్ రామకృష్ణ, ముస్లిం మత సంఘాల పెద్దలు, తదితరులు పాల్గొన్నారు.

## ప్రపంచ యాత్రికుడు అన్వేష్‌పై కేసు




**హైదరాబాద్ :** ప్రముఖ యూట్యూబర్ 'నా అన్వేషణ' అన్వేష్‌పై సైబరాబాద్ సైబర్‌క్రైమ్ పోలీస్‌స్టేషన్‌లో కేసు నమోదైంది. తెలంగాణ డీజీపీతో పాటు పలువురు ప్రముఖులపై తప్పుడు వ్యాఖ్యలు చేశాడనే అభియోగం అతనిపై నమోదు అయినట్లు సమాచారం. ప్రపంచ దేశాలన్నీ చుట్టేస్తూ.. తెగ ఎంజాయ్ చేసేస్తూ.. ఆ వీడియోలను అప్‌లోడ్ చేస్తూ పాపులారిటీతో పాటు డబ్బాలు సంపాదించుకుంటున్నాడు అన్వేష్. అయితే.. తాజాగా బెట్టింగ్ యాప్‌ల ప్రచారం పేరుతో.. తెలంగాణ డీజీపీ జితేందర్, మెట్రో ఎండీ ఎన్వీఎస్‌రెడ్డి, ఐఏఎస్ అధికారులు శాంతికుమారి, దాన కిశోర్, వికాస్‌రాజు తదితరులు రూ.300 కోట్లు కొట్టేశారంటూ ఓ వీడియో ద్వారా అతను వ్యాఖ్యలు చేశారట. అయితే అన్వేష్ అవాస్తవ, తప్పుడు సమాచారం ప్రచారం చేశారంటూ పోలీసులు సుమోటోగా ఎఫ్ఐఆర్ నమోదు చేశారు. ప్రజల్లో గందరగోళం సృష్టించాలనే ఉద్దేశంతో ప్రభుత్వ అధికారులు, చట్టబద్ధమైన సంస్థల ప్రతిష్ఠను దెబ్బతీసేందుకు.. పరువుకు భంగం కలిగించేలా వీడియో ఉంది. అధికారుల విశ్వసనీయతను దెబ్బతీసేలా.. ప్రభుత్వం మీద వ్యతిరేకత, ద్వేషాన్ని కలిగించేలా ఆ వీడియో ఉంది. తప్పుడు సమాచారాన్ని వ్యాప్తి చేసేలా వీడియో చేసిన కంటెంట్ క్రియేటర్ అన్వేష్ మీద చర్యలు తీసుకోవాలి అని సైబర్‌క్రైమ్ ఠాణా కానిస్టేబుల్ ఫిర్యాదు చేశారు. దీంతో సైబర్ పోలీసులు అన్వేష్‌పై కేసు నమోదు చేశారు. దీనిపై అన్వేష్ ఎలా స్పందిస్తాడో చూడాలి.

# బిజినెస్

## టిమ్ కుక్ సూపర్.. బెర్క్‌షైర్‌కు యాపిల్ నాకంటే ఎక్కువ ఇచ్చింది



**ఇంటర్నెట్‌డెస్క్:** ప్రపంచంలోనే దిగ్గజ ఇన్వెస్టర్ వారెన్ బఫెట్ యాపిల్ సీఈవో టిమ్ కుక్‌ను పొగడ్తలతో ముంచెత్తారు. బెర్క్‌షైర్ హాత్‌వేకు తన కంటె ఎక్కువగా యాపిలే ఇచ్చిందని పేర్కొన్నారు. టిమ్ కుక్ నేతృత్వంలో అద్భుతమైన ఆర్థిక వృద్ధిని సాధించిందని పేర్కొన్నారు. బెర్క్‌షైర్ వార్షిక మీటింగ్ ప్రారంభం సందర్భంగా బఫెట్ ఈ వ్యాఖ్యలు చేశారు. "బెర్క్‌షైర్ సంస్థకు టిమ్‌కుక్ నాకంటే ఎక్కువ చేశారు. ఆయన చేసిన దానికి క్రెడిట్ కచ్చితంగా ఇవ్వాల్సిందే. స్టీవ్ జాబ్స్‌తో నాకు కొంత పరిచయం ఉంది. అతడు చేసినట్లు మరెవరికి సాధ్యంకాదు. యాపిల్‌ను సృష్టించడం స్టీవ్‌కే సాధ్యమైంది. కానీ, ఆ సంస్థను టిమ్ వలే వృద్ధి చేయడం ఎవరికీ సాధ్యంకాదు" అని వ్యాఖ్యానించారు. టిమ్‌కుక్ 2011లో యాపిల్ సీఈవోగా బాధ్యతలు చేపట్టారు. అప్పటినుంచి కంపెనీ షేర్ విలువ గణనీయంగా పెరిగింది. 2016–19 మధ్య బెర్క్‌షైర్ సంస్థ యాపిల్లో దాదాపు 35 బిలియన్ డాలర్ల పెట్టుబడులు పెట్టింది. అవి 2023 నాటికి అవి 173 బిలియన్ డాలర్లకు చేరుకొన్నాయి. విజయవంతమైన పెట్టుబడి అయినా.. 2024లో దాదాపు 67శాతం వాటాలను బెర్క్‌షైర్ విక్రయించేసింది. కేవలం 30 కోట్ల వాటాలను మాత్రమే ఉంచుకొంది. వాటివిలువ 62 బిలియన్ డాలర్లు. ప్రస్తుతం యాపిల్ షేర్ 205 డాలర్ల వద్ద ఉంది. వారెన్ బఫెట్ బెర్క్‌షైర్ హాత్‌వే సీఈవో పదవిని త్వరలో వీడనున్నారు. ఈ మేరకు ఆయన తన రిటైర్మెంట్ ప్రణాళికలను ప్రకటించారు. 2025 చివరి నాటికి ఆ పదవి నుంచి వైదొలుగుతానని శనివారం జరిగిన వార్షిక వాటాదారుల సమావేశంలో వెల్లడించారు.

## మరిన్ని కంపెనీలు కొంటాం: ప్రముఖ సీఈవో



**న్యూఢిల్లీ:** వేల్యుయేషన్ సముచితంగా ఉంటే మరిన్ని కంపెనీలను కొనుగోలు చేస్తామని 'యూనికామర్స్ ఈసొల్యూషన్స్' సీఈవో కపిల్ మఖీజా తెలిపారు. గత నాలుగేళ్లుగా ఈ%-%కామర్స్ విభాగంలో గణనీయంగా మార్పులు చోటు చేసుకున్నాయని, ఆమ్నిచానల్‌లాంటి కొత్త మోడల్స్ తెరపైకి వచ్చాయని ఆయన చెప్పారు. కంపెనీ ఇటీవలే లాజిస్టిక్స్ మేనేజ్‌మెంట్ ప్లాట్‌ఫాం షిప్‌వేను కొనుగోలు చేసిన నేపథ్యంలో కపిల్ వ్యాఖ్యలు ప్రాధాన్యం సంతరించుకున్నాయి. యూనికామర్స్ ప్రస్తుతం 7,000 పైచిలుకు వ్యాపారా లకు సేవలు అందిస్తోందని ఆయన వివరించారు. ఈ–కామర్స్ వ్యవస్థలో కస్టమర్లతో సంప్రదింపుల దశ, లావాదేవీలను ప్రాసెస్ చేసే దశ, ఆర్డరును పూర్తి చేసే దశ అని మూడు దశలు ఉంటాయని, తమ సంస్థ ఈ మూడు అంశాల్లోనూ సర్వీసులు అందిస్తోందని కపిల్ వివరించారు. తాము ఇప్పటికే భారత్ కాకుండా ఆరు దేశాల్లో కార్యకలాపాలు సాగిస్తున్నామని, మరింతగా విస్తరించే యోచనలో ఉన్నామని ఆయన పేర్కొన్నారు.

# ఏంజెల్ ట్యాక్స్ రద్దు.. ఇన్ని ప్రయోజనాలు



దేశీయంగా అంకుర (స్టార్టప్) వ్యవస్థ ఎంతగా వేళ్లూనుకుందో చెప్పడానికి ఈ గణాంకాలే నిదర్శనం. వినూత్న ఆలోచనను సేవ/ఉత్పత్తిగా ఆవిష్కరించే ప్రక్రియలో నిమగ్నమయ్యే అంకురాలను 'నిధుల సమీకరణ ప్రక్రియలో ఇబ్బంది పెట్టిన' ఏంజెల్ ట్యాక్స్‌ను ప్రస్తుత ఆర్థిక సంవత్సరం (2025–26) నుంచి ప్రభుత్వం తొలగించింది. ఫలితంగా పెట్టుబడిదార్లకు ఊరట కలగడంతో పాటు, సంస్థ నిర్వహణ–తమ లక్ష్యాలపై మాత్రమే దృష్టి సారించేందుకు ఔత్సాహిక వాణిజ్య వేత్తలకు వీలవుతోంది.

### 2012లో అమల్లోకి

నమోదుకాని కంపెనీలు పెట్టుబడిదార్ల నుంచి సమీకరించే నిధులను, లాభంగా పరిగణించి.. సెక్షన్ 56(2)లో 7బి నిబంధన ప్రకారం ఆదాయపు పన్ను విభాగం వసూలు చేసేదే ఏంజెల్ ట్యాక్స్. అప్పట్లో అంకురాలకు బ్యాంకులు రుణాలిచ్చేవి కావు. ప్రైవేటు సంస్థలు, వ్యక్తులే పెట్టుబడులు పెట్టేవారు. అంకురం విలువ నిర్ధారించేందుకు తగిన మార్గదర్శకాలు లేనందున, నిధుల అక్రమ బదిలీకి – మనీ లాండరింగ్‌కు అంకుర వ్యవస్థను పలువురు వినియోగించుకు న్నారు. ఇలాంటి అక్రమాల నిరోధానికి 2012లో ప్రవేశ పెట్టిందే ఏంజెల్ ట్యాక్స్. ఇప్పుడు అంకుర వ్యవస్థ.. విలువ గణన ప్రక్రియలు బలోపేతం కావడం, నగదు బదిలీ–పన్ను వ్యవస్థలకు సంబంధించిన డేటా అంతా అనుసంధానమ వ్వడం వల్ల, వీటిల్లో పెట్టుబడులపై నిఘా అవసరం లేదు. 2016, 2019లో విభాగాలు, రంగాల వారీగా, దేశీయ పెట్టుబడిదార్లకు ఈ పన్ను నుంచి మినహాయింపు ఇచ్చారు. 2023లో విదేశీ పెట్టుబడిదార్లకూ ప్రయోజనాలు విస్తరించారు. ఇప్పుడు పూర్తిగా తొలగించారు.

### సంస్థ విలువను లెక్కించేందుకు

'ఒక సంస్థ విలువను లెక్కించేందుకు ప్రాఫిటబులిటీ/రెవెన్యూ మల్టిపుల్స్, డిస్కౌంటెడ్ క్యాష్‌ఫ్లోస్‌ను ప్రాతిపదికగా తీసుకుంటారు. అంకుర సంస్థల్లో ఆలోచన/ప్రోటోటైప్ ఉంటుంది కానీ, ఉత్పత్తి/సేవ ఉండదు. అవి సిద్ధం కానప్పుడే, సంస్థకు విలువ ఎలా లెక్కిస్తారు' అనేది ప్రభుత్వ వాదన. 'మా ఆలోచన కార్యరూపం దాలిస్తే, అయిదేళ్లలో ఇంత ఆదాయం/లాభాలు ఆర్జించగలం అని అంకుర సంస్థలు చెబుతాయి. వీరి బిజినెస్ మోడల్/పరిష్కరించే సమస్య తీరును బట్టి.. ఆయా సంస్థలు ఎంత వ్యాపారం చేయగలవో అంచనా వేసి, ఏంజెల్ ఇన్వెస్టర్లు పెట్టుబడి పెడతారు. 'ప్రస్తుతం ఇంతమంది వినియోగదార్లున్నారు.. తొలి ఏడాది పూర్తయ్యేసరికి ఇంతమంది ఖాతాదార్లు వస్తారు, వారిపై ఇంత ఆదాయం/లాభం వస్తుంది. డిస్కౌంటెడ్ క్యాష్‌ఫ్లో ప్రకారం.. మా సంస్థ విలువ ఇంత' అని వివరిస్తే.. అంగీకరించిన వారే పెట్టుబడి పెడతారు.

### ప్రభుత్వం ఏమనేది?

ప్రభుత్వం మాత్రం సదరు అంకురం తరహాలోని కంపెనీలను, వాటి ఆదాయాలు, లాభదాయకతను బేరీజు వేసుకుని, సంస్థకు ఒక విలువను వెల్లడిస్తుంది. అంతకుమించి విలువ చూసి, దానికనుగుణంగా సమీకరించిన నిధులపై పన్ను వేసేది. ఉదాహరణకు సదరు అంకురం విలువ రూ.5 కోట్లని ప్రభుత్వం పేర్కొంది అనుకుందాం. ఆ సంస్థ నిర్వాహకులు రూ.10 కోట్లు సమీకరించి ఉంటే, రూ.5 కోట్లు లాభంగా పరిగణించి, దీనిపై 30.9% పన్ను కట్టమని ఆదాయపు పన్ను విభాగం కోరేది. అంటే అంకుర సంస్థ రూ. కోటిన్నరపైనే పన్ను కట్టేది. అంటే వారికి మిగిలింది రూ.8.5 కోట్లు. ఆశించిన మొత్తం కంటే తక్కువ నిధులు మిగలడంతో.. సంస్థ సామర్థ్యం, భవిష్యత్తు లాభాదాయాలు అంచనాల కంటే తగ్గేవి. ఈ బాధలు పడలేక, బయటినుంచి డబ్బులు సమీకరించకుండా ఔత్సాహికులు సొంత నిధులు, సన్నిహితుల నుంచే సమీకరించేవారు.

# ఐపీవోకు సిద్ధమవుతున్న ప్రముఖ కంపెనీలు

ఆభరణాల రిటైల్ కంపెనీ ప్రయారిటీ జ్యువెల్స్ పబ్లిక్ ఇష్యూ బాట పట్టింది. ఇందుకు అనుగుణంగా క్యాపిటల్ మార్కెట్ల నియంత్రణ సంస్థ సెబీకి ముసాయిదా ప్రాస్పెక్టస్ దాఖలు చేసింది. ఐపీవోలో భాగంగా 54 లక్షల ఈక్విటీ షేర్లను కొత్తగా జారీ చేయనుంది. ఈ నిధుల్లో రూ. 75 కోట్లు రుణ చెల్లింపులకు వినియోగించనుంది. మరికొన్ని నిధులను సాధారణ కార్పొరేట్ అవసరాలకు వెచ్చించనుంది. 2007లో ఏర్పాటైన కంపెనీ బంగారం, ప్లాటినం, వెండిసహా వజ్రాలతోకూడిన ఆభరణాలను తయారు చేసి విక్రయిస్తోంది. క్యారట్‌లేన్, కళ్యాణ్ జ్యువెలర్స్, మలబార్ గోల్డ్, రిలయన్స్ రిటైల్, టీబీజెడ్, సెన్‌కో గోల్డ్ తదితర జ్యువెలరీ రిటైల్ స్టోర్లకు సైతం ప్రొడక్టులు సరఫరా చేస్తోంది. పబ్లిక్ ఇష్యూ బాటలో సాగుతున్న స్టాక్ ఎక్స్ఛేంజీ దిగ్గజం ఎన్ఎస్ఈ క్యాపిటల్ మార్కెట్ల నియంత్రణ సంస్థ సెబీతో చర్చలు నిర్వహిస్తోంది. కొన్ని కీలక అంశాల పరిష్కారం కోసం ఎన్ఎస్ఈ, సెబీ మధ్య చర్చలు కొనసాగుతున్నుట్లు సెబీ చీఫ్ తుహిన్ కాంత పాండే తాజాగా వెల్లడించారు. కీలక యాజమాన్య వ్యక్తులకు చెల్లింపులు, టెక్నాలజీ, క్లియరింగ్ కార్పొరేషన్‌లో మెజారిటీ




ఓనర్‌షిప్ తదితర అంశాలపై సెబీ ఎన్ఎస్ఈతో చర్చిస్తున్నట్లు పేర్కొన్నారు. ఎన్ఎస్ఈ ఐపీవో చేపట్టేందుకు వీలుగా ఎన్వోసీ కోసం సెబీకి దరఖాస్తు చేసిన సంగతి తెలిసిందే. ఫార్మా రంగ కంపెనీ కొరోనా రెమిడీస్ ఐపీవో బాట పట్టింది. ఇందుకు వీలుగా క్యాపిటల్ మార్కెట్ల నియంత్రణ సంస్థ సెబీకి తాజాగా ముసాయిదా ప్రాస్పెక్టస్ దాఖలు చేసింది. వీటి ప్రకారం కంపెనీ రూ. 800 కోట్ల విలువైన షేర్లను ప్రమోటర్లు, ప్రస్తుత వాటాదారులు విక్రయానికి ఉంచనున్నారు. వెరసి ఐపీవో ద్వారా రూ. 800 కోట్లు సమీకరించనున్నప్పటికీ నిధులు కంపెనీకి లభించబోవు. మహిళా ఆరోగ్య పరిరక్షణ, కార్డియో%-% డయాబెటో, పెయిన్ మేనేజ్‌మెంట్, యూరాలజీ తదితర విభాగాలలో కంపెనీ ప్రొడక్టులు రూపొందిస్తోంది.

# స్పోర్ట్స్

## టీమిండియాకు చేదు అనుభవం..

# లంక చేతిలో ఓటమి




ముక్కోణపు వన్డే సిరీస్‌లో వరుస విజయాలతో జోరు మీదున్న భారత మహిళా జట్టుకు ఎదురుదెబ్బ తగిలింది. శ్రీలంకతో ఆదివారం నాటి మ్యాచ్‌లో హర్మన్‌ప్రీత్ సేన మూడు వికెట్ల తేడాతో ఓటమిపాలైంది. కాగా శ్రీలంక– భారత్– దక్షిణాఫ్రికా మధ్య లంక వేదికగా త్రైపాక్షిక సిరీస్ జరుగుతున్న విషయం తెలిసిందే. ఇందులో భాగంగా మూడు జట్ల మధ్య ఆరు మ్యాచ్‌ల తర్వాత ఫైనల్ జరుగుతుంది. ఈ క్రమంలో తొలి మ్యాచ్‌లో శ్రీలంకను తొమ్మిది వికెట్ల తేడాతో చిత్తు చేసిన టీమిండియా.. రెండో వన్డేలో దక్షిణాఫ్రికాపై 15 పరుగుల తేడాతో గెలిచింది. తాజాగా ఆదివారం శ్రీలంకతో మ్యాచ్‌లోనూ గెలుపొంది హ్యాట్రిక్ కొట్టాలని భావించింది. అయితే, అనూహ్య రీతిలో ఓటమిపాలైంది. కొలంబో వేదికగా టాస్ గెలిచిన ఆతిథ్య శ్రీలంక తొలుత బౌలింగ్ చేసింది.

ఈ క్రమంలో బ్యాటింగ్‌కు దిగిన భారత మహిళా జట్టు నిర్ణీత 50 ఓవర్లలో తొమ్మిది వికెట్లు నష్టపోయి 275 పరుగులు చేసింది. ఓపెనర్లలో ప్రతికా రావల్ (35) ఫర్వాలేదనిపించగా.. స్మృతి మంధాన (18) మాత్రం విఫలమైంది. మిగతా వాళ్లలో హర్లీన్ డియోల్ 29, కెప్టెన్ హర్మన్‌ప్రీత్ కౌర్ 30, జెమీమా రోడ్రిగెస్ 37 పరుగులు చేయగా.. వికెట్ కీపర్ బ్యాటర్ రిచా ఘోష్ అర్ధ శతకం (48 బంతుల్లో 58)తో రాణించింది. ఆల్‌రౌండర్లు దీప్తి శర్మ 24, కశ్వీ గౌతమ్? 17.. టెయిలెండర్లు స్నేహ్ రాణా 10, అరుంధతి రెడ్డి 9 (నాటౌట్) పరుగులు రాబట్టారు. శ్రీలంక బౌలర్లలో సుగందిక కుమారి, కెప్టెన్ చమరి ఆటపట్టు మూడేసి వికెట్లతో చెలరేగగా.. డెమీ విహంగ, ఇనక రణవీర ఒక్కో వికెట్ దక్కించుకున్నారు.

### హర్షిత, నీలాక్షి హాఫ్ సెంచరీలు

ఇక లక్ష్య ఛేదనకు దిగిన శ్రీలంకకు ఓపెనర్లు హాసిని పెరీరా (22), విష్మి గుణరత్నె (33) శుభారంభం అందించగా.. వన్‌డౌన్ బ్యాటర్ హర్షిత సమరవిక్రమ హాఫ్ సెంచరీ (53)తో అదరగొట్టింది. అయితే, కెప్టెన్ చమరి ఆటపట్టు మాత్రం స్థాయికి తగ్గట్లు ఆడలేక 23 పరుగులకే వెనుదిరగగా.. కవిష దిల్హారి (35)తో కలిసి నీలాక్షి డి సిల్వా (56) ఇన్నింగ్స్ చక్కదిద్దింది. వికెట్ కీపర్ బ్యాటర్ అనుష్క సంజీవని (23), సుగందిక కుమారి (19) కుమారి కలిసి అజేయంగా నిలిచి.. జట్టును విజయతీరాలకు చేర్చారు. ఈ క్రమంలో మరో ఐదు బంతులు మిగిలి ఉండగానే ఏడు వికెట్ల నష్టానికి 278 పరుగులు చేసిన శ్రీలంక.. మూడు వికెట్ల తేడాతో హర్మన్ సేనను ఓడించింది. తదుపరి బుధవారం భారత జట్టు సౌతాఫ్రికాతో వన్డే ఆడనుంది.

## పరాగ్ పవర్ హిట్టింగ్.. ఒకే ఓవర్లో 5 సిక్సర్లు!



ఓవైపు వికెట్లు పడుతున్నా రియాన్ పరాగ్(86) మాత్రం తన పవర్ హిట్టింగ్‌తో ఈడెన్ గార్డెన్స్‌ను హోరెత్తిస్తున్నాడు. సిక్సర్లతో రెచ్చిపోతున్నాడు. మోయిన్ అలీ బౌలింగ్‌లో సిక్సర్‌తో అర్ధ శతకం సాధించిన పరాగ్.. ఆ తర్వాత నాలుగు బంతుల్ని అలవోకగా స్టాండ్స్‌లోకి పంపాడు. వీటిల్ స్వీప్ షాట్‌తో కొట్టిన సిక్సర్ మాత్రం ఖతర్నాక్ అని చెప్పాలి. పరాగ్ విధ్వంసంతో ఆ ఓవర్లో 32 రన్స్ వచ్చాయి. దాంతో, స్కోర్ 130కి చేరింది. మరో ఎండ్‌లో హెట్‌మైర్(26) సైతం దంచేస్తున్నాడు. నరైన్ ఓవర్లో ఓ సిక్సర్ సంధించాడు. దాంతో, రాజస్థాన్ 15 ఓవర్లకు 155 పరుగులు చేసింది. ఇంకా విజయానికి 52 రన్స్ కావాలి. భారీ ఛేదనలో రాజస్థాన్ రాయల్స్ బ్యాటర్లు మళ్లీ అదే తడబాటు కొనసాగిస్తున్నారు. ఈడెన్ గార్డెన్స్‌లో 205 పరుగుల కొట్టేందుకు సిద్ధమైన ఆ జట్టును మోయిన్ అలీ, వరుణ్ చక్రవర్తిలు వణికించారు. ధాటిగా ఆడుతున్న యశస్వీ జైస్వాల్(34)ను ఔట్ చేసిన అలీ కోల్‌కతాకు బిగ్ బ్రేకిచ్చాడు. ఆ తర్వాత వరుణ్.. ఒకే ఓవర్లో ధ్రువ్ జురెల్(0), వనిందు హసరంగ(0)లను డకౌట్ చేసి రాజస్థాన్‌ను పీకల్లోతు కష్టాల్లోకి నెట్టాడు. 71కే సగం వికెట్లు కోల్పోయిన జట్టును గెలిపించేందుకు పరాగ్, హెట్‌మైర్‌లు విశ్వ ప్రయత్నం చేస్తున్నారు.

## ఐపీఎల్‌లో విరాట్ అరుదైన ఫీట్.. క్రిస్ గేల్, రోహిత్ స్పెషల్ క్లబ్‌లో ధోనీ..!



ఐపీఎల్‌లో భాగంగా శనివారం జరిగిన మ్యాచ్‌లో చెన్నై సూపర్ కింగ్స్‌ను రెండు పరుగుల తేడాతో రాయల్ చాలెంజర్స్ బెంగళూరు ఓడించింది. ఆర్‌సీబీ ఆడిన 11 మ్యాచుల్లో ఇది ఎనిమిదో విజయం. ఈ విజయంతో బెంగళూరు జట్టు పాయింట్ల పట్టికలో అగ్రస్థానానికి చేరింది. టాస్ ఓడిన బెంగళూరు జట్టు 20 ఓవర్లలో ఐదు వికెట్ల నష్టానికి 213 పరుగులు చేసింది. చెన్నై జట్టు 20 ఓవర్లలో ఐదు వికెట్ల నష్టానికి 211 పరుగులు మాత్రమే చేయగలిగింది. బెంగళూరు తరఫున జాకబ్ బెథెల్ 33 బంతుల్లో 55 పరుగులు చేశాడు. ఇక విరాట్ కోహ్లీ 33 బంతుల్లో 62 పరుగులు చేశాడు. ఇది ఐపీఎల్‌లో కోహ్లీకి 62వ హాఫ్ సెంచరీ చేశాడు. ఈ సీజన్‌లో 500 పరుగులు కూడా పూర్తి చేశాడు. ఈ లీగ్‌లోని 18 సీజన్ల చరిత్రలో అత్యధికంగా 500 పరుగులు సాధించిన బ్యాట్స్‌మన్‌గా నిలిచాడు. అదే సమయంలో మహేంద్ర సింగ్ ధోని, క్రిస్ గేల్, రోహిత్ స్పెషల్ క్లబ్‌లో చేరాడు.

ఈ సీజన్‌లో కోహ్లీ 500 పరుగులు చేశాడు..

కోహ్లీ తన ఇన్నింగ్స్‌లో ఐదు ఫోర్లు, ఐదు సిక్సర్ల సహాయంతో హాఫ్ సెంచరీ చేశాడు. ఈ సీజన్‌లో ఇప్పటివరకు 11 ఇన్నింగ్స్‌లలో 63.12 సగటు, 143.47 స్ట్రయిక్ రేట్‌తో 505 పరుగులు చేశాడు. ఈ సమయంలో 44 ఫోర్లు, 18 సిక్సర్లు బాదాడు. కోహ్లీ ఒక సీజన్‌లో 500 కంటే ఎక్కువ పరుగులు చేయడం ఇది ఎనిమిదోసారి.

# ఎట్టకేలకి నితిన్ తమ్ముడు రిలీజ్‌పై క్లారిటీ వచ్చేసింది

నితిన్ ఒకప్పుడు వరుస సినిమాలతో ప్రేక్షకులని ఎంతగా అలరించే వారో ప్రత్యేకంగా చెప్పనక్కర్లేదు. ఆయన సినిమాలు కూడా మంచి హిట్స్ అయ్యేవి. కాని ఈ మధ్య ఆయన చేసిన ప్రయోగాలు ఫలించడం లేదు. నితిన్ కెరీర్ లో ఫ్లాప్స్ కొత్తేమి కాదు. ఒక దశలో కెరీర్ ముగిసింది అనుకున్న టైమ్ లో ఒక్కసారిగా బౌన్స్ బ్యాక్ అయి మంచి హిట్స్ దక్కించుకున్నాడు. ఇటీవల విడుదలైన 'రాబిన్ హుడ్' చిత్రం మంచి హిట్ దక్కించుకుంటుంది అని అందరు అనుకున్నారు. కాని అది కూడా నిరాశపరిచింది.. ఇప్పుడు ఆయన చేస్తున్న 'తమ్ముడు' సినిమా అంచనాలకు కేరాఫ్ అడ్రస్‌గా మారుతోంది. తమ్ముడు చిత్రాన్ని స్టార్ నిర్మాత దిల్ రాజు భారీ స్థాయిలో నిర్మిస్తున్నారు. ఫ్యామిలీ ఎమోషన్స్, యాక్షన్, కమర్షియల్ ఎలిమెంట్స్‌తో రూపొందుతున్న ఈ సినిమా ప్రేక్షకులని తప్పక ఆకట్టుకుంటుందని అంటున్నారు. 'వకీల్ సాబ్'తో మంచి డైరెక్టర్‌గా పేరు తెచ్చుకున్న వేణు శ్రీరామ్ ఈ సినిమాకు దర్శకత్వం వహిస్తున్నారు. తమ్ముడు చిత్రంలో నితిన్, సీనియర్ నటి లయ అక్క పాత్రల్లో కనిపించనున్నారు. కాంతార ఫేమ్ సప్తమి గౌడ హీరోయిన్‌గా నటిస్తుండగా, ఓ కీలక యాక్షన్ ఎపిసోడ్ కోసం రెండు కోట్ల రూపాయల బడ్జెట్ వేశారన్న వార్తలు కూడా హాట్ టాపిక్ అయ్యాయి. ఈ సినిమా రిలీజ్ డేట్ పై కొంత కాలంగా సస్పెన్స్ ఉంది. ఇప్పుడు, అప్పుడు అంటూ వార్తలు తెగ వైరల్ కాగా, అన్ని అనుమానాలకు తెరదించుతూ మూవీ టీమ్ రిలీజ్ డేట్ ను ప్రకటించింది. మూవీ డైరెక్టర్ వేణు శ్రీరామ్ పుట్టిన రోజు సందర్భంగా ఓ స్పెషల్ వీడియో విడుదల చేస్తూ.. జులై 4న రిలీజ్ డేట్ ను ప్రకటించారు.



# మహేష్ హీరోయిన్‌కి త్వరలో తల్లి కాబోతుందంటూ ప్రచారం

మహేష్ బాబు నటించిన నాని చిత్రంలో కథానాయికగా నటించి తెలుగు ప్రేక్షకులని అలరించిన అందాల ముద్దుగుమ్మ అమీషా పటేల్. చూడ చక్కని అందం, ఆకట్టుకునే అభినయంతో ఈ అమ్మడు బాలీవుడ్‌లోను అనేక సూపర్ హిట్ చిత్రాలలో నటించింది. 49 ఏళ్ల వయస్సు వచ్చిన కూడా ఈ అమ్మడు ఇంకా పెళ్లి చేసుకోలేదు. స్టిల్ బ్యాచిలర్. అయితే ఈ వయస్సులో కూడా తాను పెళ్లి చేసుకోకపోవడం పట్ల ఎలాంటి బాధలేదని అంటుంది. పెళ్లికి ఎప్పుడు తను ప్రాధాన్యత ఇవ్వలేదని, తన పనిని ఎక్కువగా ఇష్టపడతానని అంటుంది. రిలేషన్ షిప్ లోకి ఎంటర్ కావాలంటే దానికి కొంత సమయం కేటాయించాలి. అలానే కొంత ఇంత ఇంట్రెస్ట్ కూడా ఉండాలి. ఇప్పుడు అవి రెండు తనకి లేవని అమీషా పేర్కొంది. తనలాంటి సక్సెస్ ఫుల్ ఉమెన్, ఇండిపెండెంట్ ఉమెన్‌తో ఏ పురుషుడైనా జీవించడం అంత సులభం కాదని కూడా అమీషా చెప్పారు. తన జీవితం ఇప్పటికే పూర్తి అయిందని, తన గురించి తనకు నమ్మకం ఉందని, కాబట్టి ఇప్పుడు తనకు జీవిత భాగస్వామి అవసరం లేదని అమీషా అంటుంది. బయట నుండి వచ్చి బాలీవుడ్‌లో మంచి స్థానం సంపాదించుకున్నందుకు గర్వంగా ఉందని అంటుంది. తాజాగా అమీషా పటేల్‌కి సంబంధించిన ఓ వార్త ఇప్పుడు నెట్టింట హల్‌చల్ చేస్తుంది.తాను త్వరలో తల్లి కాబోతుంది అంటూ సోషల్ మీడియాలో జోరుగా ప్రచారం నడుస్తుంది. అందుకు కారణం ఇటీవల దుబాయ్‌లో విహారయాత్రకు వెళ్లినప్పుడు దిగిన కొన్ని ఫొటోలు ,వీడియోలు సోషల్ మీడియాలో షేర్ చేసింది. అందులో ఆమె పొట్ట కాస్త ఉబ్బినట్టుగా కనిపించడంతో అమీషా గర్భవతి అని అంటున్నారు. ముఖ్యంగా, ఆమె ఒక వీడియోలో ఆకుపచ్చ రంగు బికినీ వేసుకొని ఉండగా, అందులో ఆమె బేబీ బంప్ లుక్‌తో కనిపించింది. దీంతో ఆమె ప్రగ్నెంట్ అనే వార్తలు మరింత ఊపందుకున్నాయి. అంతేకాకుండా, ఆమె ఒక సందర్భంలో డ్రింక్ కోసం గ్లాసు పైకెత్తినప్పుడు వైన్ కాకుండా నీరు త్రాగడంతో అనుమానాలు బలపడ్డాయి. దీంతో నెటిజన్స్ కొన్ని క్రేజీ కామెంట్స్ చేస్తున్నారు. పెళ్లి కాకుండానే తల్లి అయిందంటూ తెగ ప్రచారాలు చేస్తున్నారు. అయితే అమీషా పటేల్ వ్యక్తిగత జీవితం ఎప్పుడూ హాట్ టాపిక్ అవుతూనే ఉంటుంది. గతంలో ఆమె నిర్వాన్ బిర్లాతో డేటింగ్ చేస్తోందనే వార్తలు వచ్చిన దానిపై స్పందించింది లేదు. ఇక తెలుగులో అమీషా పటేల్ బద్రి, నాని లాంటి చిత్రాల్లో నటించింది.






# అమెరికాలో రానా సందడి.. హాలీవుడ్ దిగ్గజాలతో భేటీ!

టాలీవుడ్ హీరో రానా నాయుడు యూఎస్‌లో సందడి చేశారు. ఇటీవల డబ్ల్యూడబ్ల్యూఈ రెజ్లింగ్ మేనియాలోనూ కనిపించారు. ప్రస్తుతం అమెరికాలో ఉన్న రానా మియామి గ్రాండ్ ప్రిక్స్ వీకెండ్ ఈవెంట్‌కు హాజరయ్యారు. అక్కడే హాలీవుడ్‌లో ప్రముఖ సంగీత దిగ్గజాలైన 50 సెంట్, ఆ?స్కార్ విజేత అయిన గూడింగ్ జూనియర్‌తో ముచ్చటించారు. దీనికి సంబంధించిన ఫోటోలు సోషల్ మీడియాలో వైరల్‌గా మారాయి. ఇండియాకు చెందిన లోకా లోకా పార్టీ సంస్థ ఏర్పాటు చేసిన ఈవెంట్‌కు రానా హాజరయ్యారు. ఈ నేపథ్యంలోనే లోకా లోకా సంస్థకు సహా వ్యవస్థాపకుల్లో ఒకరైన రానా దగ్గుబాటి ఈవెంట్‌లో సందడి చేశారు. ఈ కంపెనీకి హర్ష వడ్లమూడి, సంగీత దర్శకుడు అనిరుధ్ రవిచందర్ కలిసి ముగ్గురు ఈ సంస్థకు కో ఓనర్స్‌గా ఉన్నారు. అమెరికా మార్కెట్లో తమ సంస్థ విస్తరణ కోసమే రానా అక్కడికి వెళ్లినట్లు తెలుస్తోంది. రానా చొరవతో అంతర్జాతీయ స్థాయిలో ప్రముఖ లైఫ్ స్టైల్ బ్రాండ్‌గా లోకా లోకా సంస్థ మరింత బలోపేతం కానుంది. ఈ సందర్భంగా వ్యాపారం, వినోదం, క్రీడల ప్రపంచానికి నిలయమైన మియామిలో రానా దగ్గుబాటి స్పెషల్ అట్రాక్షన్‌గా నిలిచారు.



# 'హరి హర వీరమల్లు' ఫైనల్ షెడ్యూల్ కోసం పవన్ రెడీ



ఆంధ్రప్రదేశ్ డిప్యూటీ సీఎం, పవర్ స్టార్ పవన్ కళ్యాణ్ హీరోగా నటిస్తున్న 'హరి హర వీరమల్లు' చిత్రం చారిత్రక నేపథ్యంలో రూపొందుతోంది. 'రూల్స్ రంజన్' ఫేమ్ జ్యోతి కృష్ణ ఈ చిత్రానికి దర్శకత్వం వహిస్తున్నారు. రెండు భాగాలుగా రానున్న ఈ సినిమా మొదటి భాగం 'హరిహర వీరమల్లు పార్ట్ 1: స్వార్డ్ వర్సెస్ స్పిరిట్' పేరుతో విడుదల కానుంది. ఇప్పటికే విడుదలైన పోస్టర్లు, వీడియో గ్లింప్స్, పాటలతో సినిమాపై భారీ అంచనాలు నెలకొన్నాయి. మొదటి భాగం చిత్రీకరణ దాదాపు ముగింపు దశకు చేరుకుంది. అయితే, పవన్ కళ్యాణ్ రాజకీయాల్లో బిజీగా ఉండటం వల్ల మిగిలిన చిత్రీకరణ వాయిదా పడుతూ వచ్చిన విషయం తెలిసిందే. ఇప్పుడు మళ్ళీ ఈ చిత్ర షూటింగ్ ప్రారంభం కానుంది. తాజా సమాచారం ప్రకారం, పవన్ కళ్యాణ్ మే 4 నుండి షూటింగ్‌లో పాల్గొనబోతున్నట్లు తెలుస్తుంది. మే 7-8 తేదీలలో షూటింగ్ పూర్తి చేయాలని ప్లాన్ చేస్తున్నారు. ఆ తర్వాత పోస్ట్ ప్రొడక్షన్ పనులు ప్రారంభించనున్నారు. ఈ సినిమాలో మొత్తం 6 యాక్షన్ సీక్వెన్స్‌లు ఉండగా, 20 నిమిషాల నిడివి గల ఒక యాక్షన్ సీక్వెన్స్‌ను పవన్ కళ్యాణ్ స్వయంగా రూపొందించారు. ఈ సీక్వెన్స్‌లో 1100 మంది పాల్గొన్నారు. హైదరాబాద్‌లోని ఒక ప్రైవేట్ స్టూడియోలో 61 రోజుల పాటు చిత్రీకరించారు. దీని కోసం పవన్ ఎంతో కష్టపడ్డారని, అంతర్జాతీయ స్టంట్ కొరియోగ్రాఫర్లతో చర్చించారని దర్శకుడు తెలిపారు. సినిమా మొత్తంలో ఇదే హైలైట్ కానుందని ఆయన పేర్కొన్నారు. ఈ చిత్రంలో నిధి అగర్వాల్ కథానాయికగా నటిస్తుండగా, బాలీవుడ్ నటులు అర్జున్ రాంపాల్, నర్గీస్ ఫక్రీ, బాబీ డియోల్ ముఖ్య పాత్రలు పోషిస్తున్నారు. సంగీత దిగ్గజం ఎంఎం కీరవాణి ఈ చిత్రానికి సంగీతం మరియు నేపథ్య సంగీతం అందిస్తున్నారు.

Printed, Published and Edited by Makam Gangadhar, H.No. 11-5-565, Bhagya Lakshmi Towers, Venkateshwara Colony, Saroornagar, Ranga Reddy Dist. 500 035. T.G.
Owned by Makam Gangadhar and Printed at Ratna Graphics, H.No. 2-3-703/7, Thirumala Nagar Colony, Opp: Amberpet Police Line, Hyderabad - 500 013T.G.
H.No. 11-5-565, Bhagya Lakshmi Towers, Venkateshwara Colony, Saroornagar, Ranga Reddy Dist. 500 035. T.G. Editor & Managing Director: Makam Gangadhar +919393446188, RNI No. TGTEL/2025/A0121.